సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం 13 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 226
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో కీలక మలుపు

### అభిశంసన తీర్మానం స్వీకరించిన స్పీకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్12(సాక్ష్యం): ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం

మిగతా 2 లో..



## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

### ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్ ప్రభుత్వానికి కోర్టు నోటీసులు

హైదరాబాద్,ఆగస్ట్ 12(సాక్ష్యం): గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్

మిగతా 2 లో..

# జలమయమైన జంట నగరాలు

## భారీ వర్షాలతో వరంగల్ అతలాకుతలం

- అనేక కాలనీల్లో మోకాలు లోతు నీళ్లు
- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- నీట మునిగిన వరంగల్ జంటనగరాలు
- మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు
- పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు
- తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు
- సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల
- ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశం
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు
- ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ



హైదరాబాద్,ఆగస్ట్ 12(సాక్ష్యం): తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు

మిగతా 2 లో..

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్ 12(సాక్ష్యం): తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో

మిగతా 2 లో..

## సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు

### రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి



- వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు
- అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సౌకర్యాలు
- అటవీశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

హైదరాబాద్,ఆగస్ట్ 12(సాక్ష్యం): రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష

మిగతా 2 లో..

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

### బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీస్ జారీ



హైదరాబాద్,ఆగస్ట్12(సాక్ష్యం): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను

మిగతా 3 లో..

## చందానగర్‌లో భారీ దోపిడీ

- ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు
- బంగారం, వెంటి, నగదు అపహరణ
- రంగంలోకి పోలీసులు.. గాలింపు ముమ్మరం




హైదరాబాద్,ఆగస్ట్12(సాక్ష్యం): హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌడ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి.

మిగతా 3 లో..

## శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

### సుఖ్‌దేవ్ పహిల్వాన్ కేసు విచారణలో కీలక వ్యాఖ్యలు


న్యూఢిల్లీ,ఆగస్ట్12(సాక్ష్యం): నిర్ణీత శిక్ష పూర్తి చేసుకొని మరే ఇతర కేసులో దోషిగా లేదా నిందితులుగాలేని ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీం ఆదేశించింది.

మిగతా 2 లో..

## ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించండి

### విచారణచేపట్టిన సుప్రీంకోర్టు

### వివరాలతో సిద్దంగా ఉండాలని ఆదేశం
### ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం



న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(సాక్ష్యం): బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు.

మిగతా 2 లో..

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




హైదరాబాద్,ఆగస్ట్12(సాక్ష్యం): సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు

మిగతా 3 లో..

## మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(సాక్ష్యం): ఎపిలో సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది.దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు- చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది.

మిగతా 3 లో..




సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
బుధవారం 13 ఆగస్టు 2025



# సంపాదకీయం

## పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొనవటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా దగ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్ధ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.

# సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు



మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్‌ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు- చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే పక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి



అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# జలమయమైన జంట నగరాలు



మొదటిపేజీ తరువాయి..

అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం- ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. గొల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గొల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించండి

మొదటిపేజీ తరువాయి..

మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది.

# బీఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

## భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన
## త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల

కరీంనగర్,ఆగస్ట్ 12(సాక్ష్యం): కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు- ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు- తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంనిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది. అయితే వర్షాల కారణంగానే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు- జరుగుతున్నాయని, అయితే.. వాతావరణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో కీలక మలుపు

మొదటిపేజీ తరువాయి..

ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు- చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ-ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

మొదటిపేజీ తరువాయి..

ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు- చేసినట్లు- అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి..

శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై ఆందోళన సుప్రీం కోర్టు వ్యక్తం చేసింది.. వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 2002లో ఢిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ శిక్షాకాలం పూర్తయినందున అతడిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా పహిల్వాన్‌ను ఇంకా జైల్లోనే ఉంచడంపై ప్రశ్నించిన ధర్మాసనం.. ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తయిన దోషులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గడువుకు మించి ఇంకా ఎవరైనా దోషులు లేదా నిందితులు జైల్లోనే ఉన్నారా? అనే విషయాన్ని తెలుసుకోవాలని, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఢిల్లీలో 2002లో చోటుచేసుకున్న ఓ పరువుహత్య అప్పట్లో సంచలనం రేపింది. నితీశ్ కటారాను పెళ్లి మండపం నుంచే కిడ్నాప్ చేసిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ బృందం అతడిని హత్య చేశారు. ఈ కేసులో సుఖ్‌దేవ్‌కు జీవితఖైదు పడింది. 2015లో ఈ కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు.. శిక్ష తగ్గింపు లేకుండా 20 ఏళ్లపాటు- జైల్లోనే ఉండాలని ఆదేశించింది.

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు
# అప్పగింత

మొదటిపేజీ తరువాయి..

అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు- డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ ఒ÷ఎఎ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రాస్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు- ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు.

# చందానగర్‌లో భారీ దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు




సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు- గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు- తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల ఫైరింగ్ జరిపారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు.. సిబ్బందిని లాకర్ కీ అడిగారు. వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ- మేనేజర్‌పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ విరగ్గొట్టి సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడ్డారు. నగల దుకాణ సిబ్బంది భయంతో పోలీసులకు కాల్ చేశారు. ఈక్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోయారు. నిందితుల కోసం పది బృందాలను ఏర్పాటు-చేసి గాలిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు దొంగల ముఠా దుకాణంలో చొరబడిందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బంగారు ఆభరణాలు ఉన్న కౌంటర్లను దుండగులు తెరవలేకపోయారని పేర్కొన్నారు. వెండి ఆభరణాలు ఉన్న కౌంటర్లు ధ్వంసం చేసి వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. వెండి ఎంత ఎత్తుకెళ్లారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదన్నారు. బుల్లెట్ గాయమైన డిప్యూటీ- మేనేజర్ పరిస్థితి బాగానే ఉందని వివరించారు.

## శంషాబాద్‌లో ఖరీదైన గంజాయి పట్టివేత

హైదరాబాద్,ఆగస్ట్ 12(సాక్ష్యం): శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఖరీదైన గంజాయిని డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికురాలి వద్ద నుంచి రూ.13.3 కోట్లు- విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహిళను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. గత నెల 30న కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద రూ.40 కోట్లు- విలువ చేసే హైడ్రోఫోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
(A Govt. of India Undertaking)
సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్
చిరునామా - 11-1-151, మెదక్ రోడ్, సిద్దిపేట్, కాంటక్ట్ నం: 8919551105

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8 (6) నిబంధనతో చదివిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునగా ఏమనగా లెంకల మల్లవ్వ భర్త లెంకల రాములు (రుణగ్రహీత) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్‌కు చెల్లించాల్సిన **రూ.6,69,004.00 (రూపాయలు ఆరు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు మాత్రమే) 22-10-2024 నాటికి + వడ్డీ +** ఇతర వ్యయాలని రికవరీ చేయడానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారి ద్వారా **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని **29-08-2025న "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** విక్రయించడం జరుగుతుంది. రిజర్వ్ ధర **రూ. 14,79,850/-** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ. 1,47,985/-**

**రుణగ్రహీత: లెంకల మల్లవ్వ భర్త లెంకల రాములు**, పొన్నాల, సిద్దిపేట్-502277 జిల్లా సిద్దిపేట్ తెలంగాణ.
**సహ-రుణగ్రహీత: శ్రీ లెంకల రాములు** చిరునామా: ఇం.నం.6-7 పొన్నాల, సిద్దిపేట్-502277 జిల్లా సిద్దిపేట్ తెలంగాణ.
**ఆస్తి వివరణ-** మెదక్‌లో జిల్లా రిజిస్ట్రార్, సంగారెడ్డిలో, సిద్దిపేట జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సిద్దిపేట (పట్టణం), పొన్నాల, జి.పి. పొన్నాల, మండలం సిద్దిపేట (అర్బన్), సర్వే నెం. 647, ఇంటి నెం. 6-26, విస్తీర్ణం 59.36 చ.మీటర్లకు సమానమైన 71 చదరపు గజాలు, **ఆస్తి సరిహద్దులు-ఉత్తరం: 21 అడుగుల రోడ్డు, దక్షిణం: సుంకి వీరయ్య బహిరంగ స్థలం, తూర్పు: మార్వడ్ల రోడ్డు, పశ్చిమం: ఇతరుల స్థలం**
**సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు: తెలియదు**
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అంటే www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అంటే https://baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి.

తేది: 12.08.2025
ప్రదేశం: సిద్దిపేట
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**చట్టం 8(6)/చట్టం 9(1) చట్టం (అమలు) నియమాలు 2002 కింద చట్టబద్ధమైన 30/15 రోజుల అమ్మకపు నోటీసు**
దీనిని పైన పేర్కొన్న తేదీన E-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి పేర్కొన్న రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారునికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క 8(6)/నియమం 9(1) నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

## మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్
# కస్సుబుస్సు

### ఇద్దరం అన్నదమ్ములం సమర్థులమే అని వ్యాఖ్య
### ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో

నల్గొండ,ఆగస్ట్12(సాక్ష్యం): మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట



ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వడం ఎందుకు కుదరటం లేదు.. ఆ సమీకరణలు రాకుండా ఎవరడ్డుకుంటున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో మంత్రి పదవి ఇస్తానని రెండోసారి హామీ ఇచ్చారని.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో తాము ఇద్దరం అన్నదమ్ములం ఉ న్నామని గుర్తులేదా అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా కొంతమంది నేతల పరిస్థితి ఉ ందని విమర్శించారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉ న్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చారు.. ఇచ్చినప్పుడు ఇవ్వండి. ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి హామీ ఇచ్చినప్పుడు తెలియదా? అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే ఓపిక పడుతున్నా? అని అన్నారు.

## మూడురాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉ ండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్; డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది. ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన కంపెనీతో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు.

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

మొదటిపేజీ తరువాయి..

దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు.

బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు.

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నం-2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500074
ఫోన్ నం-040-49501072 మొబైల్: 7625079163 ఇమెయిల్: lbnagar@canfinhomes.com CIN No. L85110KA1987PLC00869

**డిమాండ్ నోటీస్**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్) రూల్ 3తో చదవబడిన సర్ఫేసీ యాక్ట్ ప్రకారం)**

కింద సంతకందారు, SARFAESI చట్టం కింద, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. **రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ |
|---|---|---|---|---|
| 1 | 1. రుణగ్రహీత **శ్రీమతి జె శ్రీలత** తండ్రి శ్రీ బాల్‌శెట్టి బండారి ప్లాట్ నం. 7, 1వ అంతస్తు, సరస్వతి నగర్, బైరామల్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500079. 2. సహ-రుణగ్రహీత **శ్రీమతి బండారి లలిత** తండ్రి శ్రీ బాల్‌శెట్టి బండారి ప్లాట్ నం. 7, 1వ అంతస్తు, సరస్వతి నగర్, బైరామల్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500079. | **రూ.36,29,827/- (రూ. ముప్పై ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై ఏడు మాత్రమే) 05-08-2025 నాటికి** | రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, మీర్‌పేట్ గ్రామంలోని త్రివేణి నగర్‌లో, ఎస్ఆర్ఓ ఎల్‌బినగర్, సర్వే నం. 132, 137, 138 మరియు 139, ప్లాట్ నెం. 63, అశోక్ రెసిడెన్సీలోని మూడవ అంతస్తులోని సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నెం.302, ఇంటి నెం: 6-213/3/302, (అసెస్‌మెంట్ నెం: 1195004599) 1100.00 చదరపు అడుగుల బిల్ట్ అప్ ఏరియా (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా) 26.00 చ.గజాలు లేదా 21.73 చ.మీటర్లు (మొత్తం 267.00 చ.గజాల్లోని) విస్తీర్ణంలో ఉన్న విభజించబడని వాటా భూమితో పాటు మరియు సరిహద్దులు: భూమి సరిహద్దులు: తూర్పు: 30' వెడల్పాటి రోడ్డు పశ్చిమం: ప్లాట్ నెం. 64 ఉత్తరం: 25' వెడల్పాటి రోడ్డు దక్షిణం: ప్లాట్ నెం. 78 ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: 4' వెడల్పాటి కారిడార్ పశ్చిమం: ఓపెన్ టు స్కై ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: కారిడార్, లిఫ్ట్ & మెట్లు | **29-07-2025** |
| 2 | 1. రుణగ్రహీత **శ్రీమతి ఎం ఎ మార్టిన్ మరియా** తండ్రి శ్రీ ఎం ఎ దాస్ ఇం.నం 3-16-683, ప్లాట్ నెం.39, ఎస్ బి హెచ్ కాలనీ, 5వ లేన్ ట్రిమల్గెరి, హైదరాబాద్, 500015 2.సహ రుణగ్రహీత **శ్రీమతి ఎ డెల్ఫిన్ మేరీ** భర్త. శ్రీ ఎం.ఎ.దాస్ ఇం.నం. 3-16-683, ప్లాట్ నంబర్ 39, ఎస్.బి.హెచ్ కాలనీ, 5వ లేన్ త్రిమల్ఘేరి, హైదరాబాద్, 500015 | **రూ.36,01,894/- (రూ. ముప్పై ఆరు లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల తొంబై నాలుగు మాత్రమే) 05-08-2025 నాటికి** | హైదరాబాద్ జిల్లాలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని తిరుమలగిరిలో ఉన్న సర్వే నం. 110/1లోని "దర్వేష్ హెూమ్స్" యొక్క ఇం.నం. 3-18-116, ఫ్లాట్ నం. 103లోని మొదటి అంతస్తు, బిల్టప్ ఏరియా 970.00 చ. అడుగుల్లో 25.00 చదరపు గజాల లేదా 20.90 చదరపు మీటర్ల (325.00 చదరపు గజాలలో) విభజించబడని వాటా భూమి మరియు ఆస్తి సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 102, కారిడార్ పశ్చిమం: ఓపెన్ టు స్కై ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: ఓపెన్ టు స్కై | **29-07-2025** |
| 3 | 1. రుణగ్రహీత **శ్రీ రమావత్ కిషన్**, తండ్రి రమావత్ భాస్కర్ ప్లాట్ నెం: 239, టీచర్స్ కాలనీ, బి ఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500070 2.సహ-రుణగ్రహీత **శ్రీమతి రమావత్ మంజుల** భర్త. రమావత్ కిషన్, ప్లాట్ నెం: 239, టీచర్స్ కాలనీ, బి ఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500070 | **రూ.24,00,000/- (రూ. ఇరవై నాలుగు లక్షలు మాత్రమే) 05-08-2025 నాటికి** | రంగారెడ్డి జిల్లా గతంలో హయత్ నగర్ రెవెన్యూ మండలం, ఇప్పుడు ప్రస్తుతం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, బ్రాహ్మణ్‌పల్లి, హెచ్/ఓ తొర్రూర్ గ్రామం, ప్లాట్ నెం.16 లో, సర్వే నెం. 341/A మరియు 341/EE లో, "వైవైఎన్ బిల్డింగ్" లో ఉన్న ఫ్లాట్ బేరింగ్ నెం.G6, బ్లాక్-B, గ్రౌండ్ ఫ్లోర్, ప్లింత్ ఏరియా 730 చదరపు అడుగుల (కామన్ ఏరియాతో సహా) మరియు 100 చదరపు అడుగులలో 4 వీలర్ పార్కింగ్ ఏరియాతో 25 చదరపు గజాల విస్తీర్ణం లేదా 20.90 చదరపు మీటర్ల (448.0 చదరపు గజాలలో) కు సమానమైన విభజంపబడని భూమితో మరియు మొత్తం భవనానికి సరిహద్దులు. ఆస్తి: తూర్పు: ప్లాట్ నెం.17 పశ్చిమం: పొరుగువారి భూమి ఉత్తరం: 30'0 వెడల్పు రోడ్డు దక్షిణం: పొరుగువారి భూమి ఫ్లాట్ కోసం సరిహద్దులు ఆస్తి: తూర్పు: ఓపెన్ టు స్కై పశ్చిమ: 6 అడుగుల సాధారణ మార్గం/ప్రవేశం ఉత్తరం: ఫ్లాట్ నెం.జి-5 దక్షిణం: ఓపెన్ టు స్కై | **29-07-2025** |

*** పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.**
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

తేది: 13-08-2025, ప్రదేశం: ఎల్‌బి నగర్, హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నం-2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500074 ఫోన్ నం-040-49501072/7625079163
ఇమెయిల్: lbnagar@canfinhomes.com CIN No. L85110KA1987PLC00869

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం) [(రూల్ 8(1)]**

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, రుణగ్రహీతలు **దివంగత శ్రీ అభిలాష్ సోడగం తండ్రి శ్రీ దినకర్** సోడగం మరియు **శ్రీ అభిషేక్ సోడగం తండ్రి శ్రీ దినకర్ సోడగం** మరియు అన్ని ఇతర చట్టపరమైన వారసులు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ.34,55,611/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై ఐదు వేల ఆరు వందల పదకొండు మాత్రమే)** ఒప్పంద రేట్ల వద్ద మరింత వడ్డీతో, ఆ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని **05-05-2025 తేదీన** డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని 8వ నిబంధనతో పాటు, ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని **2025 ఆగస్టు 12వ తేదీన** స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడం జరుగుతుంది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు రూ.34,55,611/- (రూపాయిలు ముప్పై నాలుగు లక్షల యాభై ఐదు వేల ఆరు వందల పదకొండు మాత్రమే) మరియు దానిపై వడ్డీకి CFHL ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరణ**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని సఫిల్‌గూడలోని **చంద్రగిరి కాలనీలో** నెం.1-30-1611/3 (పాత ఇంటి సంఖ్య 27-167/226) & **PTI** నం.**1170800607**) కలిగిన నివాస గృహం, సర్వే నంబర్లు **68/1, 70/1 & 71** లోని **ప్లాట్ నంబర్ 226** లో మొత్తం బిల్టప్ ఏరియా **1800** చదరపు అడుగుల RCC రూఫ్ (ప్రతి అంతస్తు 900 చదరపు అడుగులు) 205.00 చదరపు గజాలు లేదా 168.5 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తును కలిగి ఉంది. మరియు మండలం, . **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం : రోడ్డు, తూర్పు : పొరుగువారి ఇల్లు, పశ్చిమం : పొరుగువారి ఇల్లు.**

తేది: 13-08-2025
ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్)
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నం-2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500074 ఫోన్ నం-040-49501072/7625079163
ఇమెయిల్: lbnagar@canfinhomes.com CIN No. L85110KA1987PLC00869

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం) [(రూల్ 8(1)]**

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, కింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు ఒప్పంద రేట్ల వద్ద తదుపరి వడ్డీతో నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరుతూ ఈ క్రింది తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీలలో సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు వ్యతిరేకంగా క్రింద వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి అమౌంట్ | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | **శ్రీ బతికె చంద్రయ్య** తండ్రి బతికె కృష్ణయ్య మరియు **శ్రీమతి బతికె రేణుక** భర్త బతికె చంద్రయ్య | తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర S.R.O దమ్మాయిగూడ మునిసిపాలిటీ కింద, కీసర మండలం, కుందన్‌పల్లి గ్రామంలో, "K.S.R టౌన్‌షిప్" యొక్క సర్వే నం. 141(P), 142(P), 144(P), 145(P), 146, 147, 148(P), 149(P), 156(P), 157 మరియు 158(P), JKV-KSR ఆర్కేడ్ యొక్క సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నెం.104, మొదటి అంతస్తులోని ప్లాట్ నంబర్లు 226 మరియు 227, 800.00 చదరపు అడుగుల బిల్ట్ అప్ ఏరియాతో సహా సాధారణ ప్రాంతాలు మరియు ఫోర్ వీలర్ పార్కింగ్ కోసం 100.00 SFT, అలాగే 26.00 చదరపు గజాలు లేదా 21.73 చదరపు మీటర్ల (534.00 చదరపు గజాలలో) విస్తీర్ణంలో ఉన్న విభజించబడని వాటా భూమితో సహా. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: 6 అడుగుల సాధారణ మార్గం/ప్రవేశం, ఉత్తరం: ఫ్లాట్ నం-103, దక్షిణం: ఓపెన్ టు స్కై | **03-06-2025** | **రూ. 37,77,435/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల డెబ్బై ఏడు వేల నాలుగు వందల ముప్పై ఐదు మాత్రమే)** | **12 ఆగస్టు 2025** |
| 2 | **శ్రీ వడ్ల బ్రహ్మం** తండ్రి శ్రీ వడ్ల రాములు మరియు **శ్రీమతి సునంద వడ్ల** భర్త శ్రీ వడ్ల బ్రహ్మం | తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పీర్జాదిగూడ గ్రామం మరియు గ్రామపంచాయతీలో ఉన్న సర్వే నెం. 77/A & 78/Aలోని ఓపెన్ ల్యాండ్‌లో సాయి సత్య నిలయంలోని నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.405, మొత్తం 1037 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (సాధారణ ప్రాంతాలతో సహా) మరియు 100 చదరపు అడుగుల ఒక కార్ పార్కింగ్ ఏరియా, 46 చదరపు గజాలు లేదా 38.45 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విభజించబడని భూమితో కలిపి, మొత్తం 2442 చదరపు గజాలు లేదా 2041.51 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మరియు సరిహద్దు మొత్తం భూమి సరిహద్దులు: తూర్పు: ఓపెన్ ల్యాండ్ వెస్ట్: 30'-0" వెడల్పు రోడ్డు ఉత్తరం: 20'-0" వెడల్పు రోడ్డు దక్షిణం: ఓపెన్ ల్యాండ్ ఫ్లాట్ నం-405 సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై వెస్ట్: ఓపెన్ టు స్కై నార్త్: కారిడార్ సౌత్: ఓపెన్ టు స్కై | **03-06-2025** | **రూ.39,85,493/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల తొంభై మూడు మాత్రమే)** | **12 ఆగస్టు 2025** |
| 3 | **శ్రీ వెబ్‌స్టర్ సావియో విన్సెంట్ శ్రీ జి.ఎ.విన్సెట్ మరియు శ్రీమతి మాలా పూర్ణిమ గాబ్రియేల్ భర్త శ్రీ వెబ్‌స్టర్ సావియో విన్సెంట్** | తెలంగాణలోని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామ పంచాయతీ, మియాపూర్ గ్రామంలో, ఎస్ఆర్ఓ నారపల్లి పరిధిలోని, సర్వే నంబర్ 6లోని ప్లాట్ నెం 4లో శ్రీ సాయి రెసిడెన్సీ యొక్క మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం 302, 840 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యం (సాధారణ ప్రాంతాలతో సహా) మరియు 28 చదరపు గజాలు లేదా 23.4 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విభజించబడని భూమి, మొత్తం 375 చదరపు గజాలు లేదా 313.5 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న భూమి, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.5 పశ్చిమం: పొరుగువారి భూమి ఉత్తరం: ప్లాట్ నెం.1 దక్షిణం: 60 అడుగుల వెడల్పు గల రోడ్డు ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.-301 పశ్చిమం: ఓపెన్ టు స్కై ఉత్తరం: 6 అడుగుల వెడల్పు గల కారిడార్ & మెట్లు దక్షిణం: ఓపెన్ టు స్కై | **03-06-2025** | **రూ.19,71,267/- (రూపాయలు పంతొమ్మిది లక్షల డెబ్బై ఒక వేల రెండు వందల అరవై ఏడు మాత్రమే)** | **12 ఆగస్టు 2025** |
| 4 | **శ్రీ పగ్గిల్లు శేఖర్** తండ్రి పగ్గిల్లు మల్లేష్ మరియు శ్రీమతి పగ్గిల్లు యాదమ్మ భర్త పగ్గిల్లు మల్లేష్ | రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మండలం బడంగ్‌పేట్ మునిసిపాలిటీ పరిధిలోని గుర్రంగూడ హెచ్/ఓ నాదర్‌గుల్ గ్రామంలో ఉన్న సర్వే నెం.95 పార్ట్‌లోని ప్లాట్ నెం.37 నార్త్ పార్ట్‌లో 82 చదరపు గజాలు లేదా 68.56 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 600 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో, ఆర్‌సిసి రూఫ్‌తో కొత్తగా నిర్మించిన సెమీ ఫినిష్డ్ గ్రౌండ్ ఫ్లోర్ హౌస్ యొక్క యావత్తు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ప్రస్తుత లేఅవుట్, పశ్చిమం: 25'-0" వైడ్ రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.38, దక్షిణం: ప్లాట్ నెం.37 దక్షిణ భాగం | **05-05-2025** | **రూ.25,96,648/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల నలభై ఎనిమిది మాత్రమే)** | **12 ఆగస్టు 2025** |
| 5 | **శ్రీమతి పెనుమచ్చ లక్ష్మి** భర్త పెనుమచ్చ వెంకట్ రామరాజు మరియు శ్రీ పెనుమచ్చ వెంకట్ రామరాజు తండ్రి శ్రీ కృష్ణం రాజు పెనుమచ్చ | అత్వెల్లి గ్రామం, RO మేడ్చల్ కింద మేడ్చల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ -501102లో, సర్వే నెం. 337, 337/A & 337/Bలో, ప్లాట్ నంబర్ 105లో ఉన్న ఇల్లు నెం.6-105/A, మొత్తం 150.0 చదరపు గజాలు లేదా 125.4 చదరపు మీటర్లు, ప్లింత్ వైశాల్యం 454.0 చదరపు అడుగులు, R.C.C. గ్రౌండ్ ఫ్లోర్, మరియు సరిహద్దులుగా ఆస్తి సరిహద్దులు: తూర్పు: 20'-0' వైడ్ రోడ్, పశ్చిమం: ప్లాట్ నంబర్ 110, ఉత్తరం: ప్లాట్ నంబర్ 105/1, దక్షిణం: ప్లాట్ నంబర్ 104. | **05-05-2025** | **రూ.36,74,481/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఒకటి మాత్రమే)** | **12 ఆగస్టు 2025** |
| 6 | **శ్రీ టంకర ఆకాష్ కుమార్** తండ్రి టంకర లక్ష్మి నారాయణ మరియు శ్రీమతి టంకర రూప భర్త టంకర ఆకాష్ కుమార్ | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, SRO ఘట్కేసర్ కింద ఘట్కేసర్ మండలం మరియు మునిసిపాలిటీ, కొండాపూర్ గ్రామంలో సర్వే నెం.120 మరియు 163లో, ప్లాట్ నెం.1050 ఉత్తర భాగం 66.66 చదరపు గజాలు, ప్లాట్ నెం.1051 దక్షిణ భాగం 50 చదరపు గజాలు, మొత్తం కొలతలు 116.66 చదరపు గజాలు లేదా 97.52 చదరపు మీటర్లు, మరియు సరిహద్దు ఆస్తి సరిహద్దులు: తూర్పు: 30'-0" వైడ్ రోడ్, వెస్ట్: ప్లాట్ నెం.1078 & 1079, ఉత్తరం: ప్లాట్ నెం.1051 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.1050 దక్షిణ భాగం. | **05-05-2025** | **రూ.20,44,395/- (రూపాయలు ఇరవై లక్షల నలభై నాలుగు వేల మూడు వందల తొంభై ఐదు మాత్రమే)** | **12 ఆగస్టు 2025** |

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జ్‌కి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

తేది: 13-08-2025
ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్)
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

# నల్లబండగూడెం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి సంప్రోక్షణ శాంతి హోమం

కోదాడ ఆగస్టు 12 (సాక్ష్యం )

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం లో ముత్యాలమ్మ తల్లి సంప్రోక్షణ శాంతి హోమం గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లబండగూడెం గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద గ్రామ పురోహితులు రామయ్య



బృందం ఆధ్వర్యంలో శాంతి హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శాంతిహోమాన్ని తిలకించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని ఎలాంటి విఘ్నాలు జరగకుండా చూడాలి అని శాంతి హోమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పున్నం కోటేశ్వరరావు,నలపాటి నరసింహారావు, శరబేశ్వరరావు, ముంద్రా రంగారావు, ఏదులాపురం శ్రీనివాసరావు, ఆదినారాయణ, రమాసుందర్రావు, గోపి, నలపాటి శ్రీనివాసరావు, రంగా బాబు, బెంజిమెన్, నర్రా వెంకటేశ్వరరావు, రామచంద్రరావు, శివరామకృష్ణ, ముత్తయ్య, కలకొండ నాగేశ్వరరావు, కంచుగంటి బాబు, నేలవెల్లి నారాయణ, సిహెచ్ సుధాకర్, ముంద్ర సీతయ్య, ఈదర వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా పేద పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయం

### పీసీసీ డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



కోదాడ ఆగస్టు 12 (సాక్ష్యం)

వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు, బీరువా అందజేయడం అభినందనీయమని టీపిసీసీ డెలిగేట్, కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాలల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి జన్మదినం సందర్భంగా పేద పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శుభకార్యాల సందర్భంగా వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా రాజేష్ చౌదరిని ఆదర్శంగా తీసుకొని పేద పిల్లలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. రాజేష్ చౌదరి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ జీవి అకాడమిక్ అడ్వైజర్ రామయ్య ఇన్చార్జి పిఎన్ఆర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో లో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

## దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

మిర్యాలగూడ ఆగస్ట్ 12(సాక్ష్యం)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో మాజీ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ గౌరవ మాజీ ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు రూపవతు విష్ణు ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని గుర్తు చేశారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ



పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ధనము సన్నీ దర్శనం వినయ్ రాంబాబు అమృత ప్రణయ్ శోభన్ వినోద్ కుమార్ శేఖర్ బాబు సుందర్ జగపతి సన్నీ శృతి మమత హరిణి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్ సర్కిల్ ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)

వెంకటాపురం డివిజన్లోని మానస సరోవర్ అపార్ట్మెంట్స్, కమలయ్య ఎన్క్లేవ్లో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి, హైడ్రా అధికారులు, స్థానిక కార్పొరేటర్, కాలనీవాసులు, నాయకులతో కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మానస సరోవర్ విల్లాస్, వాసవి గ్రాండ్ విస్టా, ఎలిగెంట్ క్లౌ అపార్ట్మెంట్లలో సెల్లార్, లోతట్టు ప్రదేశాలలోకి ఎగువ ప్రాంతాల నుంచి నీరు చేరి, అపార్ట్మెంట్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీసీ రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు పంపు అవుట్లెట్ ఏర్పాటు చేయడం, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ నిర్మించడం, సర్ప్లస్ వాటర్ కోసం క్యాచ్పిట్లు ఏర్పాటు చేయడం వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కమలయ్య ఎన్క్లేవ్లో కూడా లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండి సమస్యగా మారిందని, ఈ ప్రదేశం కంటోన్మెంట్, కూకట్పల్లి, మల్కాజ్గిరి నియోజకవర్గాల సరిహద్దులో ఉండడంతో సమస్య మరింత రాజేశ్వర్, హైడ్రా అధికారులు చంద్రశేఖర్, మునిరత్నం, మానస సరోవర్ అపార్ట్మెంట్ వాసులు మనీష్, యుగంధర్, కమలయ్య



క్లిష్టతరం అవుతోందని గుర్తించారు. ఇక్కడ బాక్స్ డ్రెయిన్ను తాత్కాలికంగా పొడిగించి, వర్షపు నీరు సులభంగా డ్రైనేజీలోకి వెళ్లేలా స్ట్రామ్ వాటర్ డ్రెయినేజ్ నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ సునీల్, డీజీఎం సాంబయ్య, మేనేజర్ రమేష్, ఇంజనీరింగ్ అధికారులు డీఈ ప్రశాంతి, ఏఈ ఝాన్సీ, కంటోన్మెంట్ ఏఈ కాలనీ వాసులు వినోద్, అశోక్, రాజ్ కుమార్ రెడ్డి, అవధాని శర్మ, సూర్జిత్ సింగ్, అనిల్, హిమాన్షు, రమేష్ శర్మ, తిరుమలరావు, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, మోసిన్, సురేష్, జమధర్, ముత్యాలు, సోమయ్య, అరవింద్, ఫరీద్, స్థానిక కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఆగష్టు12(సాక్ష్యం న్యూస్ ) :

దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతుందని ఇది దేశ సమగ్రతకు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. దొంగ ఓట్ల నమోదుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఆన్లైన్లో దొంగ ఓట్ల నమోదుకు వ్యతిరేకంగా నిర్వహించిన ఓటింగ్ లో పాల్గొని



దొంగ ఓట్ల నమోదునకు ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది రాజకీయ పోరు కాదని రాజ్యాంగాన్ని కాపాడే పోరు అని అన్నారు. పార్లమెంటులో సాక్షాధారాలతో సహా ఓట్ల చోరీపై మాట్లాడితే ఎన్నికల కమిషన్ మోడీ ఆదేశాలతో కుట్రపూరితంగా నోటీసులు జారీచేసి అరెస్టు చేయడం తగదన్నారు. ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై విపక్షాలు పోరాటం చేస్తున్నాయని అన్నారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న నిబంధన పై తాము పోరాడుతున్నామని అన్నారు. రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ జవాబు ఇవ్వకుండా నోటీసులు జారీ చేసి అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాలలో



ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు రోటరీ క్లబ్ మంజీరా ,సంగారెడ్డి వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్తు పదార్థాల వినియోగముపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి డి.ఎస్.పి. శ్రీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడరాదని, మత్తు పదార్థాలపై ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత యువతరానిదేనని తెలిపినారు. మత్తు పదార్థాలు మెదడుపై మరియు నరాలపై ప్రభావము చూసి వ్యక్తి మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని, యువత హిరాయిన్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపినారు. ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశం అని, యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొంటే ప్రపంచంలో భారత దేశము త్వరితంగా అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉంటుందని తెలిపినారు. దేశానికి బలము మరియు బలహీనత యువతనేనని, మత్తు పదార్థాలు వినియోగించిన, అమ్మిన నేరమని వాటికి సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 100కు తెలియజేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన రాజు గౌడ్, తెలంగాణ రీజియన్ ఎం.సీ .హెచ్. చైర్మన్ మాట్లాడుతూ యువత రీడింగ్ మరియు కమ్యూనికేషన్స్ స్కిల్ పెంచుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడాలని, తాత్కాలిక ఆనందాలకు లోను గాకుండా ఉన్నత జీవనాన్ని కలిగి ఉండాలని తెలిపినారు. రోటరీ క్లబ్, స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ .పి లింగాగౌడ్ మాట్లాడుతూ యువత సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనవసరమైన ఫోన్ కాల్స్ కు, మన ఫోన్లో వచ్చే లింకులకు రెస్పాండ్ కారాదని తెలిపినారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న భరోసా స్టేట్ కోఆర్డినేటర్ దేవలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు



పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే ఫోక్సో చట్టం ద్వారా వారు శిక్షకు అర్హులు అవుతారని, అటువంటి వారికి బెయిల్ కూడా లభించదని, భరోసా కేంద్రం ద్వారా లైంగిక వేధింపులకు గురైనటువంటి వారందరికీ అన్ని రకాల న్యాయ, ఆర్థిక మరియు మానసిక సహకారాన్ని భరోసా ద్వారా అందించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరియొక గౌరవ అతిథి డాక్టర్ రాజు గౌడ్, తెలంగాణ రీజియన్ ఎం. సి. హెచ్. చైర్మన్ మాట్లాడుతూ యువత సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చే ఫోన్లకు రెస్పాండ్ కావద్దని, మన ఫోన్ లోకి వచ్చే ఏ.పీ.కే ఫైల్స్ ను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయరాదని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్,డాక్టర్ జోష్ణ, డాక్టర్ సుమతి దేవి, డాక్టర్ వాణి, అధ్యాపకులు దేవేందర్ అరుణ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చందానగర్ ఖజానా జ్యువెల్లర్స్‌లో కాల్పులు

### డిప్యూటీ మేనేజర్ సతీష్ కి కాలుకు తగిలిన బుల్లెట్

శేరిలింగంపల్లి, సాక్ష్యం

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖజానా జ్యువెల్లర్ షాపులో గుర్తు తెలియని




ఆరుగురు దుండగులు ఆయుధాలతో వచ్చి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం చందానగర్‌లోని ఖజానా జ్యువెల్లర్స్ షోరూంలో మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు ఆయుధాలతో వచ్చి కాల్పులు జరిపారు. సిసి ఫుటేజ్ లను సైతం ధ్వంసం చేశారు. అందులో ఉన్న సిబ్బంది ఆపడానికి ప్రయత్ని%శీ%చే క్రమంలో డిప్యూటీ మేనేజర్ సతీష్ కాలుకు బుల్లెట్ తగిలి గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న ఒక బ్యాగ్ లో వెండి ఆభరణాల మూట తీసుకొని పరారయ్యారనీ తెలిపారు. దీనితో అతన్ని చికిత్స నిమిత్తం పక్కనే ఉన్నా పిఆర్ కే హాస్పిటల్‌కు తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు షోరూం యజమానుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ వ్యక్తులు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు అన్న వివరాలు తెలియాల్సి ఉందని, ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించలేదని పోలీసులు తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నారాయణఖేడ్ ఆగష్టు12( సాక్ష్యం న్యూస్ ):

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ గీతాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ మనూరు మండల 'పరిధిలో ఉన్న వివిధ గ్రామాలకు సంబంధించిన కార్మికులకు రెండు నుండి నాలుగు నెలల వరకు 'పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే ప్రతినెల సబ్బులు సరుపులో బెల్లం లాంటి కాస్మోటిక్ ఇవ్వడం లేదని దాని అమలు చేయాలని అన్నారు అలాగే కార్మికులకు ప్రభుత్వం అధికారంలోకి రాకముందే నీవు అధికారంలోకి వస్తే 18000 పెంచుతామని ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని అన్నారు అలాగే జిపి కార్మికులకు 'రిటర్మెంట్ అయిన తర్వాత రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని మరణిస్తే మట్టి ఖర్చులు లక్ష రూపాయలు డ్యూటీలో మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని అన్నారు లేనియెడల ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నూతన గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య బాలప్ప ఉపాధ్యక్షులు నర్సింలు సహాయ కార్యదర్శి సయ్యద్ కోశాధికారి దయాన స్వామి సంజీవులు తుకారం లక్ష్మయ్యతదితరులు పాల్గొన్నారు



## ఎరువుల వివరాలను రిజిస్టర్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి: జిల్లా అధికారి శ్రవణ్ కుమార్

### చిన్న సన్న కారు రైతులు రైతు బీమా వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

చిట్యాల ఆగస్టు 12(సాక్ష్యం)
ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో,ఇపిఓఎస్ మిషన్లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. చిట్యాల మండలం గుంద్రంపల్లి గ్రామం రైతు వేదిక లో





వీడియో కాన్ఫరెన్స్ లో రైతు నేస్తం కార్యక్రమం వీక్షించి జిల్లా వ్యవసాయ అధికారి ప్రకృతి వ్యవసాయం గురించి రైతులతో చర్చించడం జరిగింది. రైతు బీమా పథకము ఈనెల 13 చివరి తేదీ కావడంతో ప్రతి చిన్న సన్న కారు రైతులు రైతు బీమా చేయించుకోవాలని తమ కుటుంబానికిరైతు బీమా చేయూతనివ్వాలని కోరడమైనది వెంటనే దరఖాస్తులను రైతు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ జత చేసి సమీపంలో ఉన్న రైతు వేదికలో ఏఈఓ లకు ఇవ్వవలసిందిగా సూచించారు.అనంతరము గుంద్రంపల్లి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఎరువులు తనిఖీ చేసి మాట్లాడుతూ ప్రతి రైతుకి ఉన్న ఎకరాలను బట్టి మాత్రమే ఎరువులను ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఎరువులు కావాల్సిన అంత సరఫరా అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ ఎసి రెడ్డి దయాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు,ఏఈఓ వీణ కుమారి, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం

### – సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి,

చౌటుప్పల్ ఆగస్టు 12 (సాక్ష్యం )
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల సిపిఎం పార్టీ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి జయంతి ని





చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో సిపిఎం పార్టీకి సీతారాం ఏచూరి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి సిపిఎం కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అనంతరం బీహార్ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, రాగిరి కృష్ణయ్య, గోశిక కరుణాకర్, నాయకులు బొడ్డు అంజిరెడ్డి, బోయ యాదయ్య, తూర్పునూరి మల్లేశం, కొండే శ్రీశైలం, బాలరాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిబిఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

### స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఆగస్ట్ 12(సాక్ష్యం): న్యాయవాదులు గట్టు- వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు.

# మాది పేదల ప్రభుత్వం

## విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

మెదక్ జిల్లా ప్రతినిధి
( సాక్ష్యం న్యూస్ ), 12 ఆగస్టు:



మాది పేదల ప్రభుత్వమని.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్ లో మెదక్ నియోజకవర్గం లోని 223మంది లబ్ధిదారులకు రూ 63లక్షల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.రామాయంపేట పట్టణంలో రూ 200కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు.పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు.

తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల దుర్గ భవాని టెంపుల్, ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చి ల అభివృద్ధి కి గత ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, శంకర్, బ్లాక్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి,మహేందర్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు గౌడ్, లింగం, శంకర్, రాజిరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్ క్రిష్ణ, కోర్వి రాములు, హంజాద్, లల్లూ, మహిపాల్ యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ,ఔషధ పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించకుండా తనిఖీలు

మెదక్ జిల్లా ప్రతినిధి
( సాక్ష్యం న్యూస్ ) 12ఆగష్టు:
మంగళవారం ప్రజావాణి హాల్ నందు ఫ్యాక్టరీలు, రసాయన పరిశ్రమల్లో భద్రతపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీతో సమావేశం నిర్వహించారు. గత జూన్ 30 న సంగారెడ్డి జిల్లా, పాశమైలారం లో సంభవించిన అతిపెద్ద విస్ఫోటనాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాక్టరీలు, ప్రత్యేకించి రసాయన పరిశ్రమలు, ఔషధ యూనిట్లలో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో భాగంగా జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేసి, ఆ కమిటీల ద్వారా ఆయా పరిశ్రమలలో భద్రతను తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ అంశం పై మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పరిశ్రమలు, కార్మిక ,కాలుష్య నియంత్రణ మండలి, తదితర సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులు భద్రతపై దృష్టి సారిస్తూ కర్మాగారాలలో పనిచేసే కార్మికుల యొక్క :ఫోన్ నంబర్స్ పూర్తి సమాచారం యాజమాన్యం దగ్గర ఉండాలని, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా, చూడాలని, మత్తు పదార్థాలు వాడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిన



పక్షంలో యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్యాక్టరీల డైరెక్టర్ అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కమిటీ ఆయా రసాయనిక పరిశ్రమలు, ఔషధ యూనిట్లను తనిఖీ చేసి నిర్దేశించిన ప్రొఫార్మా లో నివేదిక సమర్పించాలని , ఇదే అంశంపై నివేదిక అందిన తర్వాత తిరిగి సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు ,రసాయనిక, ఔషధ యూనిట్లలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య ,డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మోహన్ బాబు,డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్ శ్రీనివాసరావు, కర్మ గారాల జిల్లా ఉప ప్రధాన అధికారి శ్రీమతి లక్ష్మీ కుమారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, కాలుష్య నియంత్రణ మండలి, కార్మిక శాఖ అధికారులు,ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మాలలకు అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మాలలకు న్యాయం చేయాలని బిజెపి తరుపున లేఖ రాయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావుకు వినతి

సికింద్రాబాద్, ఆగస్ట్ 12 (సాక్ష్యం):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల మంది మాల మాల సంఘాల జేఏసీ చైర్మన్ మాందాల భాస్కర్.. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర యూనివర్సిటీ జేఏసీ నాయకులు రాహుల్, సైదులు, వీరస్వామి, ప్రణయ్, రేణు, కార్తీక్ లతో పాటు జిల్లా నాయకులు మల్లెల నర్సింగరావు లతోపాటు బిజెపి పార్టీలోని మాల సామాజిక వర్గం చెందిన నాయకులు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు.. వడ్డేటి దేవేందర్.. సంగోది పరమేష్ కుమార్



సమాజానికి, మాల విద్యార్థులకు మాల ఉద్యోగులకు మాల ఎస్సీ వర్గీకరణ చట్టం ద్వారా జీవో నెంబర్ 99 ప్రవేశపెట్టి. మాలలకు పూర్తిగా అన్యాయం చేశారని జేఏసీ నాయకులు ఆరోపించారు. రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా అన్యాయం చేస్తున్నందుకు నిరసనగా.. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చేస్తున్న. ధర్మ పోరాటంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు. ఎన్. రామచంద్ర రావు తెలంగాణ రాష్ట్ర బాలకిషన్ (బాలన్న ). గౌరవ అధ్యక్షులు చెరుకు రామచందర్ ల నేతృత్వంలో తెలంగాణలో మాల విద్యార్థులు మాల ఉద్యోగులు మాల నిరుద్యోగులు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యల వల్ల ఎదుర్కొంటున్న సమస్య మీద వినతి పత్రం అందజేశారు. రోస్టర్ విధానం వల్ల లెక్కలతో కూడిన. సమగ్ర వివరాలను వినతి పత్రం ద్వారా బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు కు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి. జేఏసీ. ఉస్మానియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏకపక్షంగా ఎస్సీ వర్గీకరణ ద్వారా గ్రూప్ త్రీ లో 26 మాల ఉప కులాలను చేర్చి. విద్యా ఉద్యోగాల్లో. రోస్టర్ 22 గా చేర్చి మాల సమాజానికి పూర్తిగా అన్యాయం చేస్తున్నారని.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనతా పార్టీ పక్షాన వెంటనే. లేఖ రాయాలని బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావుకి విజ్ఞప్తి చేశారు.

## బుషిపాక గణేష్ కు ఓయూ డాక్టర్ రేట్

సికింద్రాబాద్, ఆగస్టు 12.(సాక్ష్యం):
ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్రం డిపార్ట్ మెంట్ లో కృష్ణ చైతన్య పర్యవేక్షణలో (తెలంగాణలో లో దళితుల యొక్క సామాజిక, ఆర్థిక జీవన విధానం, స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని దళితులకు దళిత బంధు పథకం ఎలా ఉ





పయోగపడింది) అనే అంశం పై పీహెచ్డీ పూర్తి చేసిన సందర్భంగా బుషిపాక గణేశ్ కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టర్ రేట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డా. బుషిపాక గణేష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతం ముషిపట్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొన్నారు. సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ ఉద్యమంలో కీలకంగా పని చేసి వర్గీకరణ సాధించే వరకు పని చేయడం జరిగింది, ప్రస్తుతం కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ లో పని చేస్తున్నాను ,మా తల్లీతండ్రులు బుషిపాక యాదగిరి, ఎల్లమ్మ కూలి పనులు చేసుకుంటూ నా యొక్క ఉన్నత చదువుల కోసం వారు పడ్డ శ్రమ జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని వారికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలియజేశారులి మరియు నా పీహెచ్డీ పూర్తి అయ్యే వరకు సహకారము అందించిన నా జీవిత భాగస్వామి బుషిపాక అనితకి మరియు అధ్యాపక బృందానికి, రిటైర్డ్ ప్రొఫెసర్స్ కు మరియు నా తోటి స్కాలర్స్,. మిత్రులకు ,శ్రేయోభిలాషులకు మరియు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

## గాజులరామారంలో సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం సి పి ఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ : సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను ఈనెల 20 నుండి 22 వరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజుల రామారావు మహారాజ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ తెలిపారు.



మంగళవారం సదాశివపేట లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ లను సిపిఐ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను ఈనెల 20వ తేదీ నుండి 22 వరకు హైదరాబాద్ గాజులరామారం మహారాజా గార్డెన్ లో జరగనున్నాయన్నారు. ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లా సదాశివపేట కొండాపూర్ మునిపల్లి మండలాల నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుల లక్ష్మి, శివలీల బుజ్జమ్మ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ ఆగష్టు12(సాక్ష్యం న్యూస్ ) :
భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు



డాక్టర్ కడియం కావ్య తెలిపారు. గత కొన్ని రోజులుగా వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాపల్లి జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఎంపీ సూచించారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళరాదన్నారు. నది, నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నంబర్లకు లేదా స్థానిక అధికారులకు సమాచారం అందించవలసిందిగా ఎంపీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కూడా సూచించారు.

## డ్రోన్ల వినియోగంలో మాజీ సైనికుల సేవలు

**మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం**

**హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్**

విజయవాడ,ఆగస్ట్ 12(సాక్ష్యం): మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్, కోరమాండల్ ఇంటర్నేషనల్ మరియు దక్ష డ్రోన్స్ ఆధ్వర్యంలో హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగాకుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళ్లు ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించ వచ్చాన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటు-పడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. డ్రోన్ల వినియోగంలో కోరమాండల్ కల్పిస్తున్న అవకాశాలను వారు ఉపయోగించుకోవాలని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు. కోరమాండల్ కంపెనీ, మాజీ సైనికోద్యోగులు ఇద్దరూ దీన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని వివిధ రంగాల్లో పునర్ నిర్మిస్తున్నామన్నారు. డ్రోన్ల వినియోగంతో అటు- కంపెనీకి, ఇటు- మాజీ సైనికోద్యోగులకు కూడా మంచి జరుగుతుందన్నారు.రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంటు-లో ఖాళీలను భర్తీ చేయనున్నారన్నారు. మన డిపార్ట్ మెంట్ కు సంబంధించిన విషయాలు హోమ్ శాఖకు వెళ్లిన వెంటనే హోంశాఖ కార్యదర్శి స్పందిస్తూ పూర్తి చేస్తున్నారన్నారు. మాజీ సైనికోద్యోగులు పిల్లలను పోషించే సమయంలో పెన్షన్ పై జీవితాన్ని నెట్టు-కొస్తున్నారని, ఎక్కువ మంది 35 సంవత్సరాల వయస్సుకే దేశం కోసం సర్వీసు నుంచి డిశ్చార్జి చేస్తున్నారన్నారు. వేరే ఆదాయం పెంచుకునేలా చూసుకోవాల్సిన అవసరం మాజీ సైనికోద్యోగులకు ఏర్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అందిపుచ్చు కోవాల్సిన అవసరం వీరిపై ఉందన్నారు. కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో దక్ష డ్రోన్స్ ఉచిత శిక్షణ తీసుకుని మరోసారి దేశానికి, రాష్ట్రానికి సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్స్ ను వ్యవసాయ రంగంలోనే కాకుండా ఎన్నో విధాలుగా ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు. దక్ష డ్రోన్స్ సీఈవో సమీర్ సచిదానంద మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో డ్రోన్ల ద్వారా ఆధునిక వ్యవసాయం చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. మాకు ఇక్కడ అవకాశం కల్పించారని దాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఆరెంటియస్ టెక్ సర్వీసెస్ ఎండీ ఆదిత్య మనోహర్ మాట్లాడుతూ డ్రోన్ల - టె-క్నాలజీలో మెలుకువలను ఉపయోగించే పద్ధతులను మాజీ సైనికోద్యోగులకు అందిస్తామన్నారు. స్వాగతోపన్యాసం చేసిన సీవోవో కె. శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ డ్రోన్ ల గురించి అవగాహన కల్పించటం, ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహకరించే అగ్రగామి సంస్థ ఆరెంటియస్ -టె-క్ సర్వీసెస్ అని వివరించారు. కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. సత్య ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డా. కె. కళ్యాణ వీణ, మాజీ సైనికోద్యోగులు, తదితరలు పాల్గొన్నారు.

## 15 నుంచి ఎపి సచివాలయంలో నో ప్లాస్టిక్

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై పూర్తి నిషేధం**

**అధికారులతో సమీక్షించిన సిఎస్**

అమరావతి,ఆగస్ట్12(సాక్ష్యం): ఎపిని వచ్చే ఏడాది జూన్ 5 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దానిలో భాగంగా ఈనెల 15వ తేదీన నుండి ఎపి సచివాలయంలో నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళికి కలుగుతున్న నష్టం వర్ణణాతీతం. ఈనేపధ్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన రాష్ట్ర సచివాలయం నుండే ముందుగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేందుకు శ్రీకారం చుట్టనున్నారు. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ నిషేధంపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల కార్యదర్శులతో సమావేశమై చర్చించారు. ఆగష్టు 15 నుండి ఎపి సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై ఆయన కార్యదర్శులతో సమీక్షించారు. ముఖ్యంగా పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఒకసారి వాడి పడేసే వివిధ క్యారీ బ్యాగులు,ప్లాస్టిక్ మంచినీటి సీసాలు,గ్లాసులు, ప్లేట్లు-,కప్పులు,స్పూన్లు,ఫోర్కులు, ఫినాయిల్ సీసాలు, డబ్బాలు తదితర వస్తువులను పూర్తిగా నిషేధించే ఇందుకు తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ విజయానంద్ చర్చించారు. ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్,ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, పిసిబి చైర్మన్ కృష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా,కృష్ణబాబు, సిసిఎల్ఏ జయలక్ష్మి,జిఏడి ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా, సిఆర్డిడిఏ కమీషనర్ కె.కన్నబాబు,ముఖ్య కార్యదర్శి సునీత,కార్యదర్శులు తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.

## అంటువ్యాధులకు తోడు జ్వరాలు

**భయంతో ఆస్పత్రులకు పరుగు**

ఏలూరు,ఆగస్ట్12(సాక్ష్యం): వర్షాల సీజన్ కావడంతో ప్రజలకు అంటువ్యాధులు తప్పడం లేదు. దీనికితోడు ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల జ్వరాలతో బాధపడుతున్నారు. వైరల్ ఫీవర్‌తో పాటు మలేరియా కూడా విజృంభిస్తోంది. నిగత కొద్దిరోజుల నుంచి అనేక గ్రామాల్లో దగ్గు, జలుబులు తీవ్రరూపం దాల్చడమే కాకుండా చాలా మంది జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు వైరల్ ఫీవర్‌లుగా పేర్కొంటున్నప్పటికీ లక్షణాలు మాత్రం మలేరియా, టైఫాయిడ్‌లను పోలినట్లుగానే ఉంటున్నాయి. జ్వరాలు జనాన్ని భయానికి గురిచేస్తున్నాయి. వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికి పారిశుధ్య సమస్య కారణంగా వైరల్ జ్వరాలు విభృంభిస్తున్నాయంటున్నారు. వాతావరణంలో వేడితీవ్రత తగ్గకపోవడం అలాగే వర్షాల కారణంగా నీరు నిలిచి ఉంటున్నందున ఈగలు, దోమలు వృద్ధి చెందిన వైరల్ జ్వరాలతో పాటు డయేరియా లాంటి రోగాలు విస్తరిస్తున్నాయంటున్నారు. అలాగే జ్వరాలకు తోడుగా దగ్గు, జలుబు కూడా సాధారణ ప్రజానీకాన్ని సతమతం చేస్తోంది. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వర బాధితులు క్యూ కడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖ రక్త పరీక్షల నమూనా శిబిరాలను సైతం చేపట్టింది. వరద ప్రాంతంతో పాటు పలు గ్రామాల్లో దోమల మందులను పిచ్‌కారి చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి చర్యలను చేపడుతున్నప్పటికి పారిశుధ్య సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. మురికి కాలువలతో పాటు గుంతల్లో నిలిచిపోయిన నీటికారణంగా ఈగలు, దోమలు తీవ్రంగా ప్రబలుతున్నాయంటున్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో కూడా జ్వరాలు తీవ్రంగా విస్తరించడానికి కారణమవున్నాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

# పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం

**ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు**

**స్త్రీశక్తి సన్నద్ధతపై చంద్రబాబు నాయుడు సమీక్ష**

అమరావతి,ఆగస్ట్12(సాక్ష్యం): రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు- సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు



పరచాలని సీఎం నిర్దేశిరచారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు.

వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

# పులివెందులలో ప్రశాంతంగా ఉప ఎన్నిక

**ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత**

**ఓటమి భయంతో వైకాపా నేతలు దిగజారుడు ఆరోపణలు**

**ఉప ఎన్నికలపై మంత్రి డోల వీరాంజనేయ స్వామి**

విజయవాడ,ఆగస్ట్12(సాక్ష్యం): పులివెందులలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని పులివెందల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలపై మంత్రి డోల వీరాంజనేయ స్వామి అన్నారు.లా అండ్ ఆర్డర్ కాపాడుతూ.. ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత కల్పిస్తున్నారని వెల్లడించారు. మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రీజనల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి డోల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. వైసీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు దాదాపుగా రూ.100 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారని మంత్రి ఆరోపించారు. 154 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మంత్రి డోల వీరాంజనేయ స్వామి విమర్శించారు. ఈరోజు పులివెందులలో కూడా వైసీపీ ఓటమి ఖాయమని.. వారు జీర్ణించుకోలేకపోతున్నారని ఆక్షేపించారు. ఓటమిని జీర్ణించుకోలేక రెక్కింగ్ చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే 35శాతం ఓటింగ్ జరిగిందని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేశారని అంటున్నారని.. మరి టీడీపీ ఎమ్మెల్సీని కూడా అరెస్ట్ చేశారు కదా అని ప్రశ్నించారు. చట్టం



తన పని తాను చేసుకుపోతోందని ఉద్ఘాటించారు. వైసీపీ లాగా తాము ధర్నాలు గొడవలు చేయడం లేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతానికి పులివెందులలో ఉప ఎన్నిక ప్రశాంతంగా నడుస్తోందని... ఈ ఎన్నికలో కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. చట్టాన్ని గౌరవించాలని... ఏకపక్షంగా రాజకీయం చేయటాన్ని ఎవరూ ఉపేక్షించరని హెచ్చరించారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో వినూత్నమార్పులు తెస్తున్నామని నొక్కిచెప్పారు. పిల్లలకు వసతి, చదువు పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన బియ్యం ఇచ్చే సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ మరువలేనిదని ఉద్ఘాటించారు. రూ. 143 కోట్లతో హాస్టళ్లను రిపేర్లు చేయిస్తున్నామని.. హాస్టళ్లకు రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. హాస్టళ్లలో ఉన్న పిల్లలు ఎవరూ తక్కువ కాదని అన్నారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడించారు. వార్డెన్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ వర్క్ షాప్‌లో చర్చిస్తామని మంత్రి డోల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

## రెండు జడ్పీటీసిల కోసం ఇంత దారుణమా

- దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం
- టిడిపి ఏజెంట్‌లా డిఐజి కోయ ప్రవీణ్
- మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు



అమరావతి,ఆగస్ట్12(సాక్ష్యం): పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఎప్పుడూ జరగనంత ఘోరంగా జరుగుతున్నాయని వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 2017లో నంద్యాల కంటే దారుణంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.. మంగవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు క్యూ లైన్లో నిలబడి ఓట్లు వేస్తున్నారని.. దొంగ ఓట్లు- వేసిన వాళ్ళ పేర్లతో సహా మా నేతలు వివరాలు తెలిపారన్నారు.. పోలీస్ యంత్రాంగం వైసీపీ నేతలను బూతుల దగ్గరకు రాకుండా అడ్డుకున్నారు.. మా పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారం తిప్పారని మండిపడ్డారు.. ఇవాళ ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి మర్చిపోయి టీడీపీ ఏజెంట్ లా ఎన్నిక జరిపే కార్యక్రమం డీఐజీ కోయా ప్రవీణ్ చేపట్టారని ఆరోపించారు. ఇంత దారుణంగా ఆయన ప్రవర్తిస్తుంటే సమాజం చూస్తూ ఊరుకుంటుందా..? అని ప్రశ్నించారు. పోలీసులు దొంగ ఓట్లు వేసే వాళ్లను అడ్డుకోకుండా వీళ్ళే తీసుకువెళ్లి వేయిస్తున్నారు.. పులివెందుల వైసీపీ కార్యాలయంలో అవినాష్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్ళారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. మరో డీఎస్పీ నానా దుర్భాషాలు ఆడారని.. కార్యాలయం బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. మీరు ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటు-ంది.. నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని విమర్శించారు.. మీరు తీసుకువచ్చిన సంస్కృతి మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా..? అని నిలదీశారు. చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు.. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఎందుకు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్న భావన కలగదా..? అన్నారు. పోలీసులే ఎన్నికలు చేసే దుష్ట సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు వాళు ళ్ల విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాష్ రెడ్డిని అడ్డుకుంటు-న్నారు.. చంద్రబాబు దగ్గర శెభాష్ అనిపించుకునే ప్రయత్నం చేస్తున్న డీఐజీ కోయా ప్రవీణ్.. దీనికి తప్పనీ సరిగా మూల్యం చెల్లించుకోకతప్పదు.. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించండి అని జనం ఎందుకు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు.. మహిళలు తమ ఓట్ల కోసం ధర్నాలు చేస్తున్నారు.. అక్కడేం జరుగుతుందో రాష్ట్రం మొత్తం చూస్తున్నారు.. జమ్మలమడుగు వైస్ చైర్మన్ వచ్చి దొంగ ఓట్లు- వేసి వెళ్ళారు.. వైసీపీ కార్యకర్తలు బయటకు రాకుండా చేసి పోలీసుల సమక్షంలోనే దొంగ ఓట్లు- వేసుకున్నారని మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యానించారు.

# సాంఘిక సంక్షేమశాఖలో వినూత్న మార్పులు

**విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు**

**సంక్షేమ శాఖమంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి**

విజయవాడ,ఆగస్ట్12(సాక్ష్యం): సాంఘిక సంక్షేమశాఖలో వినూత్న మార్పులు తీసుకువస్తున్నామని, హాస్టల్స్ లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ కాన్ఫరెన్స్ ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు-, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు- విడుదల చేయడం జరిందన్నారు. మొత్తంగా దాదాపు రూ. 300 కోట్లు- హాస్టల్స్ కు కేటాయించామని తెలిపారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వసతుల మెరుగుపై దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లదకరంగా ఉంటూ చదువు పై దృష్టి నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ే

కంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హాస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి డోలా చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం



అందిస్తున్నాము. ఈ ఏడాది నుండి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తున్నామన్నారు. ఇంటర్ లో, పదవ తరగతిలో గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించుకున్న విషయం విదితమే అని అన్నారు. మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సత్కరించుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ-తత్వం అలవడటంతో పాటు- ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయికి చేర్చడానికి రీజనల్ వర్క్ షాపు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ అందిస్తామన్న నమ్మకం తల్లితండ్రుల్లో కల్పించడమై ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. హాస్టల్ లో ఉంటు-న్న విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మంచి భోజనం ఏర్పాటు- చేయాలని, వసతి సౌకర్యాలు బాగుండాలని ఆదేశించారు. రీజనల్ కాన్ఫరెన్స్ల ఏర్పాటులో భాగంగా మొదటగా విజయవాడలో, అటుపై విశాఖపట్నం, తిరుపతి లలో కూడా రీజనల్ వర్క్ షాపు లు త్వరలో ఏర్పాటు- చేయనున్నామని తెలిపారు. వర్క్ షాపులో వార్డెన్లు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, డైరెక్టర్ లావణ్య వేణి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్ టీ- ఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన హాస్టల్ వార్డెన్లు, అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యోద్యమంలో ఉర్దూ పాత్రపై వ్యాసరచన: మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ వెల్లడి

అమరావతి,ఆగస్ట్12(సాక్ష్యం): స్వాతంత్ర్యోద్యమంలో ఉర్దూ పాత్ర అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ- సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు- మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఏపీ ఉర్దూ అకాడమీ నేతృత్వంలో రాష్ట్ర మైనారిటీ- సంక్షేమ శాఖ, విద్యా శాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీ-లను 13,14 వ తేదీలలో



నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనారిటీ- సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాట్లు- చేశామన్నారు. రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి మైనారిటీ- సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీ-ల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వతంత్ర ఫలాలను అందించాయన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్ర పై వ్యాసరచన, వక్తృత్వపోటీ-లలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు- మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనారిటీ- శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు

## కోదాడ కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం



కోదాడ ఆగస్టు 12 (సాక్ష్యం) కోదాడ కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్ ఇండియా పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతి ని పురస్కరించుకొని జాతీయ గ్రంథాలయ దినోత్సవం ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదస రాణి, అధ్యాపక బృందం నివాళుల ర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ హదస రాణి ఆధ్వర్యంలో దివంగత ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశంలో గ్రంధాలయ ఉద్యమానికి మూల పురుషుడు ఎస్ ఆర్ రంగనాథన్ అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, కళాశాల గ్రంథాలయ అధికారి మాతంగి యాకో బు, అధ్యాపకులు నిర్మలా కుమారి, ఎస్.ఎం. రఫీ, పల్లపాటి సైదులు, ఫ్రాన్సిస్, సుమలత, సైదమ్మ, అధ్యాపకేతర సిబ్బంది వేణుగోపాల్, ఇస్మాయిల్, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలు జ్ఞానభావంతో నిర్వహించుకోవాలి
### రూరల్ ఎస్సై వేణుగోపాల్ రెడ్డి



కోదాడ ఆగస్టు 12( సాక్ష్యం) శ్రీకృష్ణాష్టమి వేడుకలు జ్ఞానభావంతో నిర్వహించుకోవాలని రూరల్ ఎస్సై వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జగద్గురువు శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత జ్ఞానం అందరికి తెలిసేలా వేడుకలు నిర్వహించాలని సూచించారు. త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో నిర్వహించే శ్రీకృష్ణాష్టమి ఉత్సవం 16వ తేదీన శ్రీకృష్ణ ప్రతిమను ఏర్పాటుచేసి గురుపూజతో వేడుకలు ప్రారంభమవుతాయి. 18వ తేదీన శ్రీకృష్ణ ప్రతిమను పల్లకీలో ఉంచి భగవద్గీత శ్లోకాలను పఠిస్తూ వీధుల్లో ఊరేగింపు నిర్వహించడంతో వేడుకలు ముగుస్తాయని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వేడుకల నిర్వహణ కోసం రూరల్ ఎస్సై వేణుగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేయగా ఎస్సై సానుకూలంగా స్పందించి, శాంతియుత వాతావరణంలో శ్రీకృష్ణుడి భక్తిమార్గంలోకి ప్రజలు నడిచేలా నిర్వహించుకోవాలన్నారు. జాస్తి శివరామకృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమం




చిట్యాల ఆగస్టు 12(సాక్ష్యం) చిట్యాల మండలం వనిపాకల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ గోల్డ్ ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పీఎంజేఎఫ్ లయన్ ఎద్దుల అంజిరెడ్డి పాల్గొని విద్యార్థులకు డైరీలు అందజేసి అనంతరం మాట్లాడుతూ ఉండే క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ఇష్టంగా చదివి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీనయ్య చారి మాట్లాడుతూ విద్యార్థుల చదువు యొక్క ఆవశ్యకత భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథాన్ని చిన్నప్పటినుండి అలవర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కర్నాటి విష్ణు, దాసోజు శ్రీనివాసాచారి,చొక్కలా రవీంద్ర చారి, ఉపాధ్యాయులు దంతూరి సైదులు,జి రవీందర్ రెడ్డి, సిహెచ్ నరసింహ చారి,కవిత, జ్యోతి,విజయ,ఎన్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిధుల అవకతవకలపై
## ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులపై విచారణ చేయాలి



చిట్యాల ఆగస్టు 12(సాక్ష్యం) చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఅనేక సమస్యలకు కారణమైనటువంటి ప్రధానోపాధ్యాయురాలుపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్, ఎంఈఓ సైదా నాయక్ కి వినతి పత్రం అందజేసిన మాజీ ఎస్ఎంసి చైర్మన్ పోలపల్లి సత్యనారాయణ అనంతరం మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కొరకు సుమారు 7 లక్షల రూపాయల వరకు నిధులు రావడం జరిగింది వచ్చిన నిధులను దుర్వినియోగం చేయడంజరుగుతుందని ఆరోపించారు. తోటి ఉపాధ్యాయుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని గతంలో కూడా ఇలానే ప్రవర్తిస్తే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకొని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుల విధుల నుండి తొలగించారు ఇప్పటికైనా విచారణ చేసి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉన్నతాధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా నాయకులు గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడుని
## పోలీసులు గృహనిర్బంధం చేయడాన్ని ఖండిస్తున్నాం
### - బీజేపీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తోకల సాయి



చౌటుప్పల్ ఆగస్టు 12 (సాక్ష్యం) హైదరాబాద్ లోని బంజారాహిల్స్ పెద్దమ్మ టెంపుల్‌లో బీజేపీ నేతలు కుంకుమార్చన చేయాలని వెళుతున్న సందర్భంలో ముందస్తుగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ను తన నివాస గృహంలో మంగళవారం పోలీసులు నిర్బంధం చేయడంతో,చౌటుప్పల్ మున్సిపాలిటీ భాజపా నాయకులు రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భాజపా చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తోకల సాయి మాట్లాడుతూ.. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ని పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దురహంకారానికి, దౌర్జన్యానికి ప్రత్యక్ష ఉదాహరణ అని. ఈ చర్యను ఖండిస్తున్నామని అన్నారు.ప్రజలు తమ ఆచారాలు, మతపరమైన హక్కులు, దేశభక్తి కార్యక్రమాలు స్వేచ్ఛగా నిర్వహించుకునే హక్కును ఎవరూ హరించలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ చర్యలను ఆపివేయాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో భాజపా మున్సిపాలిటీ నాయకులు బుడ్డ సురేష్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం, ఉపాధ్యక్షులు నల్ల శివప్రసాద్ , గుండెబోయిన వెను యాదవ్, కానుగు శేఖర్, సత్తి రెడ్డి, దామోదర్ రెడ్డి,బొల్లమోని నరసింహ,మార్గం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు మారినా ప్రజల బతుకు మారలే

- నారాయణఖేడ్ నియోజకవర్గంలో తండావాసుల దీనస్థితి
- 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో ప్రభుత్వ పాఠశాల లేనితాండాలు
- రోడ్డు మార్గం లేక గర్భిణీ స్త్రీ నరకయాతన
- ప్రభుత్వాలకు, అధికారులకు కనిపించడం లేదా
- సమస్యలు పరిష్కరించి తండావాసులను ఆదుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు డిమాండ్





నారాయణఖేడ్ ఆగస్టు 12( సాక్ష్యం న్యూస్ ) సిపిఎం పార్టీ నారాయణఖేడ్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా శేరితాండ,మున్యా నాయక్ తండ పర్యటించే ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. నాగలిగిద్ద మండలంలో శాంతినగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల చేరితాండ మున్యా నాయక్ తండాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో రోడ్డు మార్గం మరియు ప్రభుత్వ పాఠశాలలు కూడా లేనటువంటి దుర్భరమైనటువంటి జీవితాన్ని గడుపుతున్నటువంటి తండావాసుల దీనస్థితి పాలకులకు,అధికారులకు కనిపించడం లేదా అని విమర్శించారు. గురుసింగ్ తండా శేరితాండ మధ్యన ఆవుసలి వాగు పై రెండువందల మీటర్లు బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని, బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో గ్రామం నుండి బయటికి వెళ్లి చదువుకోలేనటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి గర్భిణీ స్త్రీని రెండు కిలోమీటర్లు మోసుకొని రావడం వలన మార్గమధ్యంలోనే డెలివరీ అయినటువంటి హృదయ విధారకరమైనటువంటి విషయాలు చోటు చేసుకున్న సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఎద్దేవ చేశారు. 500 మీటర్లు బ్రిడ్జి నిర్మాణం మరియు సిసి రోడ్ల నిర్మాణం చేస్తే ఆ తాండావాసుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఓట్లపుడే కనిపిస్తున్నటువంటి తండావాసులు ఓట్లు అయిపోయిన తర్వాత ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వృద్ధాప్య వితంతు పెన్షన్లు తీసుకోవడం కోసం రెండు కిలోమీటర్లు మూసుకొని వచ్చి తీసుకోవడం అంటే సిగ్గుచేటని,పంచాయతీ కార్యదర్శి తండాలకు రావట్లేదనీ, వీరి పెన్షన్లు గ్రామ పరిపాలన అధికారి తంబుతో ఆ గ్రామంలోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంచినీటి సమస్య పరిష్కరించాలని,పిచ్చి మొక్కలు పెరగడం వలన పాములు,తేళ్లు తిరుగుతున్నాయని, వీధి దీపాలు, మురికి కాలువలు అస్సలు లేవనీ ఈ కనీస సౌకర్యాలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కమ్యూనిటీ హాల్ రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిందనీ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పాలకులు ప్రభుత్వ అధికారులు వెంటనే ఈ తాండాలను పర్యటించి ఈ సమస్యలన్నీ పరిష్కరించకపోతే తాండావాసులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి ఎన్.రమేష్,అరుణ్,మండల నాయకులు గణపతి, తండావాసులు పాల్గొన్నారు.

## వెల్టూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల
## విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు.. పెన్నులు పంపిణీ




సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామం ఎం పీ పీ ఎస్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు తో విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా పెన్నులు పెన్సిల్ పంపిణీ చేశారు ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటరీగా చెప్పిన ఉపాధ్యాయురాలు పుట్టినరోజు వేడుకలను పిల్లల ముందు జరుపుకోవాలని పిల్లలకి పెన్సిల్లు పెన్నులు స్కేల్ ఇవన్నీ పెట్టుకోవడానికి ఒక పౌచ్ ఇవ్వడం జరిగింది ఇలా ఇవ్వడం ఆనందంగా ఉందని వ్యక్తం చేసింది ఉపాధ్యాయుల బృందం సన్మానం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ గారి అక్రమ అరెస్టును ఖండించిన
## మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫిజ్ మొల్సాబ్



మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 12 ఆగష్టు ఓట్ల చోరీ గురించి ప్రశ్నిస్తే కేసులా, ఇది ప్రజాసమ్యమా లేక రాచరికమా, అని ప్రశ్నించారు, హాఫిజ్ మొల్సాబ్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును కలరాస్తున్న బీజేపీ ఎన్నికల కమిషన్ ను గుప్పిట్లో పెట్టుకొని అడ్డదారిలో బీజేపీ గద్దెనెక్కింది అని ఆయన పేర్కొన్నారు,బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో ఓట్ల చోరీ తో గద్దె నెక్కింది అని అన్నారు, ఇది అన్యాయం అని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం తగదు అని అన్నారు, మన రాజ్యాంగని అపహాస్యం చేస్తున్న బీజేపీ కి బుద్ధి చెప్పవలసిన అవసరం ఉంది అని అన్నారు, ప్రతి ఒక్కరు మన ఓటు కోసం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గారికి అండగా నిలబడుదాం అని పిలుపునిచ్చారు.

# దేశభక్తిని చాటిన తిరంగా యాత్ర





సికింద్రాబాద్, ఆగస్టు 12 (సాక్ష్యం) స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం తార్నాకలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. లాలాపేట ఇసుక భాయ్ వద్ద తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. లాలాపేట శాంతినగర్ తార్నాక మానికేశ్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో కొనసాగిన ఈ తిరంగా యాత్రలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు నివాసానికి చేరుకున్నారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల సారంగా పాని, పొచయ్య యాదవ్,శ్రీనివాస్ చారి,ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరిశీలన
### - సదాశివపేట మండల విద్యాధికారి ఎన్.శంకర్





సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని మంగళవారం రోజున ఆత్మకూర్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న విద్యాబోధనను పరిశీలించి, ఇంటర్నల్ మార్కుల కొరకు విద్యార్థులు వ్రాసినటువంటి రికార్డులను పరిశీలించడం జరిగిందని, ముందు ముందు జరగబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, ప్రతిరోజు ఉదయం 4 గంటలకు నిద్ర మేల్కొని, సబ్జెక్టు వారీగా అన్ని విషయాలు చదివి, అర్థం కాని విషయాలను వెంటనే తరగతిలో సబ్జెక్ట్ టీచర్స్ కు తెలిపి నివృత్తి చేసుకొని, వార్షిక పరీక్షల లో మంచి మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్.ఎం రామకోటయ్య, సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు
## పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు నివేదికలు రూపొందించాలి
### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 12 ఆగస్టు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు 3 రోజులలో నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జయచంద్ర రెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, డిఎం రెడ్ కో రవీందర్ చౌహన్ లతో కలిసి జిల్లా అధికారులతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, అన్ని యాజమాన్యాల గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, ఈ మేరకు ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను నిర్ణీత నమూనాలో పూరించి 3 రోజులలోగా నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కార్యాలయాలలో కాళీ స్థలాల వివరాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిని
## హత్య చేసే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ గుండాలు





శంకరంపేట్ 12 ఆగస్టు ( సాక్ష్యం న్యూస్ ) మండలంలో ఈరోజు సాయంత్రం పలు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసి స్థానిక మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి వద్దకు చేరుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ పై కర్రలు ఇనుప రాడ్లతో వారి కారు పైకి సుమారు 50 మంది కాంగ్రెస్ గుండాలు ఒకేసారి ఎగబడి మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ ఎంపీపీ ని హత్య చేసే ప్రయత్నం చేశారు. మాకు వ్యక్తిగత దారులకు దిగడం చేతకాక కాదు మా కార్యకర్తలు మేము నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఉండాలని కోరుకొని ఎలాంటి దాడులకు గొడవలకు పాలుపడటం లేదు. దాని అలుసుగా భావించి మీరు అభివృద్ధి చేయడం చేతగాక మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక. మేము ఈ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ మీకంటే ఎక్కువగా వారికి సేవలు చేస్తున్న దాన్ని మరియు మిమ్మల్ని అనుక్షణం ప్రశ్నిస్తూ మీ దుర్మార్గాలను ఎండగడుతున్న దానిని జీర్ణించుకోలేక మాపై వ్యక్తిగత భౌతిక దాడులకు దిగడం సరికాదని హెచ్చరిస్తున్నాము. మేము గాని మా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాని వ్యక్తిగత దాడులకు దిగితే బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా ఏ ఒక్కరు కూడా మీ ఊర్లలో నీ గల్లీలో తిరగలేరని హెచ్చరిస్తున్నాము తస్మాత్ జాగ్రత్త. మీకు దమ్ముంటే మీకు శాతనైతే నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించండి అంతేగాని మాజీ ఎమ్మెల్యే పైన వ్యక్తిగతంగా దాడులకు దిగితే దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరిస్తున్నాం. అలాగే ఈరోజు పోలీస్ వారు సమయానికి చేరుకోకపోతే మాజీ ఎమ్మెల్యే గారు మరియు మాజీ ఎంపీపీ ప్రాణాలతో బయటపడి వారు కాదు దీనికి ప్రత్యక్ష సాక్షులు అక్కడున్న పోలీసులు కాబట్టి పోలీసు వారు ఈ చర్యను ప్రత్యక్షంగా చూశారు కాబట్టి చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి అధ్యాపకుల విద్యార్థుల సహకారంతో ఈ కాలేజీ పూర్వ విద్యార్థి కీర్తిశేషులు జెర్సీ బాల్రాజ్ గౌడ్ జ్ఞాపకార్థం కాలేజ్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు , అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. అవసరమన్న వారికి ఆపదలో రక్త దానం చేసి ప్రాణాలు కాపాడాలని, ముఖ్యంగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన విషయంలో రాష్ట్రంలోనే ముందుండాలని అన్నారు. మన జిల్లాకే కాకుండా చుట్టుపక్కల జిల్లాలకు కూడా రక్తాన్ని అందిస్తున్నామని, మన జిల్లాలోని జిల్లా అధికారులు, మరియు సిబ్బంది తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ప్రతి ప్రజావాణిలో కోరుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం రాజన్న, కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు రఘుకుమార్, దస్థిరం, నరసింహం, రమేష్ రెడ్డి, కాలేజీ అధ్యాపకులు శ్రీనివాస్ రావు, సుధాకర్, కీర్తిశేషులు బాలరాజు భార్య, పిల్లలు, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.

## ఎన్ హెచ్ 16 రహదారి పర్యవేక్షించిన కలెక్టర్ సీపీ




**సిరికొండ ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** ఎన్ హెచ్ 63 రహదారిని పర్యవేక్షించిన కలెక్టర్ సి పి.మొత్తం 26 బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత అధికారులతో పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ ్ స్పాట్గా గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్. ఈ మధ్య కాలంలో నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో, అట్టి రోడ్డు ప్రమాదల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల కోసం మంగళవారం నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎన్ హెచ్ 63 కమర్ పల్లి నుండి బోధన్ వరకు గల 77 కిలోమీటర్లు పరిధిలో గల రోడ్డు ను పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి ఎన్ ఐ సి శాఖ, పంచాయతీ శాఖ, మోటార్ వెహికిల్ శాఖ , 108 సర్వీస్ శాఖ మొదలగు శాఖ ల అధికారులతోసమన్వయంతో క్షుణ్ణంగా పర్యవేక్షణ చేశారు. ఈ పర్యవేక్షణ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, ఐ.ఏ.ఎస్. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. పాల్గొన్నారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈ దిగువ విధముగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వర్షం కారణంగా రోడ్డులో ఎక్కువగా గుంతలు ఏర్పడడం వలన ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని వాటి మరమ్మత్తులు త్వరగా చేయాలని అన్నారు. ఎన్ హెచ్ 63 పరిదిలో ఉన్నటువంటి దుకాణాలు, అడ్వటైజ్మెంట్లు బోర్డ్స్, విగ్రహాలు వెనుకకు జరిపించాలని తెలిపారు. గ్రామాలలో పాదాచార్లు దాటుటకు జీబ్రా క్రాసింగ్ లైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొన్నిచోట్ల జంక్షన్లు మూసి వేయడానికి బారికేడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మూల మలుపుల రోడ్డులో విశాలముగా కనపడే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఆర్మూర్ పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదం సంఘటన దృశ్యాన్ని తిలకించడం జరిగింది. రిఫ్లెక్షన్ రేడియం స్టిక్కర్లను అవసరం గల చోట్ల ఏర్పాటు చేయాలన్నారు. అప్రోచింగ్ రోడ్ల వద్ద అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారి ని కలిపేటటువంటి అన్ని రకాల రోడ్లకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వేగ నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. బ్లె%శీ%కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని గ్రామాలలో గ్రామ ప్రజల నిర్ణయం మేరకు వారి సూచనలను కూడా తీసుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్ణయించి పోలీసులు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో ప్రజల కూడా సహకరించాలని తెలియజేశారు. ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ పెర్కిట్ ఈ ఈ ఎ. మలారెడ్డి , ప్రాజెక్టు డైరెక్టర్ మంచిర్యాల శ్రీ అజయ్ , ఆర్ టి ఏ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ఆర్ అండ్ బి ఏ ఈ సతీష్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం సిబ్బంది శ్రీ రామకృష్ణ, ట్రాఫిక్ ఎసిపి మస్తాన్ అలీ , ఆర్మూర్ ఏసీపి వెంకటేశ్వర్ రెడ్డి, బోధన్ ఏసీపి శ్రీనివాస్, ఆర్ ఎ డి మేనేజర్ శ్రీ వర్మా, 108 ఈఎంఆర్ఐ సర్వీసెస్ రామలింగేశ్వర రెడ్డి, అర్మూర్ మున్సిపల్ కమీషనర్ రాజు , సిఐలు, ఎస్సైలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో కుంటలో దూకిన మహిళ.. కాపాడిన దేవునిపల్లి పోలీసులు


– తక్షణమే స్పందించి సాహసోపేతంగా రక్షించిన ఎస్ఐ భువనేశ్వర్, కానిస్టేబుల్ బాలకృష్ణ

– దేవునిపల్లి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** సోమవారం మధ్యాహ్నం రాజీవ్ నగర్ కాలనీలో చోటుచేసుకున్న సంఘటనలో, దేవునిపల్లి పోలీసులు తమ ధైర్యం, చాకచక్యం, సేవా ధ్యేయంతో ఒక మహిళ ప్రాణాన్ని కాపాడి ఆదర్శంగా నిలిచారు. ుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనోవేదనకు లోనైన మహిళ, రాజీవ్ నగర్ కాలనీ సమీపంలోని కుంటలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించారు. ఈ సమయంలో అక్కడ ఉన్నవారు, చూసి కుంటలో ఎవరో దూకి మునుగుతున్నట్లు గమనించి, వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే దేవునిపల్లి పోలీస్ స్టేషన్ రెండవ ఎస్ఐ భువనేశ్వర్, మరియు కానిస్టేబుల్ బాలకృష్ణ, సంఘటన స్థలానికి చేరుకొని, నీటిలో అపస్మారక స్తితిలో ఉన్న మహిళను బయటకు తీసి ప్రాథమిక చికిత్సలో భాగంగా కడుపులోని నీటిని బయటకు తీయడం ద్వారా ఆమె ప్రాణాలను రక్షించి, భద్రంగా ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఒక మహిళ ప్రాణాలను సాహసోపేత చర్యల ద్వారా కాపాడిన ఎస్ఐ భువనేశ్వర్, కానిస్టేబుల్ బాలకృష్ణ ను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, క్యాష్ రివార్డ్ తో ప్రత్యేకంగా అభినందించారు.

## గాంధీ గంజి ఆవరణంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ అడ్డా కామారెడ్డి జిల్లా కామారెడ్డి జిల్లాలోని గాంధీ గాంధీ ఆవరణంలోని డీసీఎం అసోసియేషన్ వారు 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఏఎస్పీ చైతన్య రెడ్డి హాజరై ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఏఎస్పి మాట్లాడుతూ నేరాలను నియంత్రణ చేయడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేయడం జరిగింది. ఇందులో డీసీఎం యూనియన్ ప్రెసిడెంట్ సెక్రెటరీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నిజామాబాద్ జిల్లా బేస్ బాల్ మహిళల ప్రబుల్స్ ఎంపిక




**డిచ్పల్లి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** డిచ్పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి బేస్ బాల్ మహిళల సెలక్షన్ ప్రబుల్స్ ఎంపిక నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ఈ క్రీడాకారిణిలకు మూడు రోజులపాటు శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి స్కూల్ ప్రిన్సిపల్ నళినీ మేడం గారు క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 16 నుండి 18 వరకు అదిలాబాద్ జిల్లాలో ఐపి స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని జిల్లాకు మరియు స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఆల్ ద బెస్ట్ తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరీ వినోద్ సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సప్న జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వనిత మరియు సాఫ్ట్బాల్ కోచ్ మౌనిక స్కూల్ పీఈటీలు జోష్న నర్మద మరియు సీనియర్ క్రీడ కారినీలు పాల్గొన్నారు

## బాధితురాలికి ఎల్ఓసీ అందజేత



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12.(ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి భార్య స్వరూప అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం తెలుపగా వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి విట్టల్ రెడ్డి భార్య స్వరూప కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 3,00,000/- రూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విట్టల్ రెడ్డి కుటుంబసభ్యులు కృత్జ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం మండల స్థాయి ఐకెపీ సమావేశం




**కమ్మర్పల్లి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** . కమ్మర్పల్లి ఐకెపి మహిళ భవనంలో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు, భాగంగా ఎంపీడీవో రాజా శ్రీనివాస్, మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల మహా గ్రౌండ్ వేళలో, 44 మంది లబ్ధిదారులు 13 నాటికి తమ ఇండ్ల ప్రాంగణాల్లో ముగ్గులు పోసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో మండల స్థాయి ఐకెపి-డ్వాక్రా మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు, లబ్ధిదారులకు అవసరమైన సలహాలు, మార్గదర్శకాలు అందించారు. మహిళా సంఘ ప్రతినిధులు, అందరికీ ఇళ్లు అందిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సూచించారు. అలాగే,అందరి భాగస్వామ్యంతో, ఈ ఇందిరమ్మ పథకం ఇండ్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమ్మర్పల్లి మండల ఐకెపి డ్వాక్రా మహిళలకు కోరారు,ఈ కార్యక్రమంలో ఐకెపి డ్వాక్రా సంఘ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్ర దేశం అని మరోసారి రుజువైంది"

– విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజు విద్యార్థి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ అమెరికా పర్యటనలో ఉన్నా పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ భారతదేశాన్ని ఉద్దేశించి అణు బెదిరింపులు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "భారత్పై అణు బాంబుల దాడి చేస్తామని ప్రకటించడం పాకిస్తాన్ యొక్క రూపం ఇతర దేశాలు అర్థం చేసుకోవాలన్నారు ఉగ్రవాద దేశంగా స్పష్టమైన నిదర్శనం. ఈ వ్యాఖ్యలతో ఆ దేశం అసలు ముఖచిత్రం ప్రపంచానికి మరోసారి బహిర్గతమైంది," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ను అంతర్జాతీయంగా ఉగ్రవాద దేశంగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వినయ్ కుమార్ ప్రపంచ దేశాలను డిమాండ్ చేశారు. ఇటువంటి బెదిరింపులకు భారతదేశం భయపడేది లేదని, ప్రతిస్పందించాల్సి వస్తే పాకిస్తాన్ను నేలమట్టం చేసే శక్తి భారత్కు ఉందని ఆయన హెచ్చరించారు. "భారత యువత దేశ భద్రత కోసం ఏ సమయంలోనైనా పోరాటానికి సిద్ధంగా ఉంది అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సేన నాయకులు రాహుల్,దినేష్, మధు, గోపాల్, నవీన్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి: మండల ఏఈఓ శ్రీకాంత్



**ఇందల్వాయి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** , మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ 11, ఆగస్టు ఇందల్వాయి మండలానికి సంబంధించిన కొత్త పట్టా పాస్బుక్ రైతులతోపాటు ఇంతవరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు మాత్రమే జూన్ 5వ తేదీ వరకు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రైతులకు సూచించారు వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ కొత్తగా పట్ట పాసుబుక్ వచ్చిన రైతులు మాత్రమే రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరారు ఈ దరఖాస్తుకు కావలసిన పత్రం (1)దరఖాస్తు ఫామ్ (2) రైతు పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ (3)మండల %హామిఖీజూష్ట్రశీఅవ% తో డిజిటల్ సంతకం చేసిన డిఎస్ పేపర్ తో పాటు (4) ఆధార్ కార్డు (5) నామ్ ని ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రైతు వేదికలో ఉన్న వ్యవసాయ అధికారులకు దరఖాస్తు సమర్పించాల్సిందిగా రైతులను కోరారు 14 ఆగస్టు 1966, నుండి,14,ఆగస్టు,2007 జూన్ (5) తేదీ వరకు వచ్చిన కొత్త పట్టాదారు పాస్ బుక్స్ ఇంతవరకు రైతు బీమా చేసుకొని రైతులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఏఈఓ శ్రీకాంత్ తెలిపారు మధ్యలో జన్మించిన రైతులు మాత్రమే ఈ రైతు బీమా పథకానికి అర్హులని తెలిపారు ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు రైతులు మాత్రమే రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఏఈఓలు ప్రకాష్ గౌడ్ ఏఈ పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు కావాలని పిడిని కలిసిన మాజీ ఎంపీపీ



**ఇందల్వాయి మండల ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** ఇందల్వాయి మండల కేంద్రంలోని గ్రూపుల నాయక్ తండ లో బైపాస్ రోడ్డు కావాలని ఈరోజు పిడిని కలవడం జరిగింది. ఎంపీపీ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో రూపులా నాయక్ తండ దేవి తండా ఎత్తుతాండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నేషనల్ హైవే పిడి గారికి కామారెడ్డి లో కలిసి సర్వీసు రోడ్ వేయుటకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గతంలో శ్రీ జగదంబ మాత సేవలాల్ మహారాజ్ దేవాలయానికి రావడానికి సర్వీస్ రోడ్ లెక్క ప్రమాదాలు జరుగుతుందని అలాగే ఎత్తుతాండ వాళ్లకు కూడా సర్వీస్ రోడ్ లేక ఇందల్వాయి వెళ్లడానికి ప్రమాదాలు జరుగుతుంది కావున జిల్లా సదర్ నాయక్ రాజు నాయక్ గారితో కలిసి ఎంపీపీ గారు పిడి గారిని కలవడం జరిగింది నేషనల్ హైవే పిడి గారు కూడా సానుకూలంగా స్పందించి వెంటనే అక్కడ వచ్చి పరిశీలించి సహకారాలు అందిస్తానని వీలైన త్వరగా ఈ ప్రమాదాలు జరగకుండా సారీస్ రోడ్డు చేయుటకు నేను కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దానికి మూడు తండాల పెద్దమనుషులు మి శివరాం మహారాజ్ పిడికి ధన్యవాదాలు తెలియజేశారు

## ఆర్మూర్ అభివృద్ధి కోసం నిధులు కావాలి


– ముఖ్యమంత్రిని కోరిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్ ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,ని ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గఅభివృద్ధి కోసం ఆర్అండ్ బి రోడ్లకు,పంచయత్ రాజ్ రోడ్లకు,ఆర్మూర్ పట్టణ అభివృద్ధి కి ఎస్ డి ఎఫ్ నిధులుకేటాయించాలని కోరారు అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రి కి తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో అన్ని స్థానాలను గెలుచుకునే లాగా కార్యకర్తలతో పాటు నేను పనిచేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినయ్ రెడ్డి తెలిపారు.

## ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ గుర్తింపు

సీపీ సాయి చైతన్య



**కమ్మర్పల్లి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** కమ్మరపల్లి మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ పంపు ఏరియాలో నిజామాబాద్ నగర పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలలో అధిక రోడ్డు ప్రమాదాలు చోటుచేస్కోవడం తో బ్లాక్ స్పాట్స్ను గుర్తించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్మూర్, ఏసీబీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ,సీఐ భీంగల్, పొనంసత్యనారాయణ ఆర్ఎన్బీ, ఎన్హెచ్ఐ, ఆర్టీఏ, పంచాయతీ అధికారులు ఉన్నారు. ప్రమాదాల మూల కారణాలను విశ్లేషించి, మళ్లీ ఇటువంటి ఘటనలు జరగకుండా నిరోధక చర్యలు తీసుకోవాలని సీపీ సాయి చైతన్య సూచించారు. ముఖ్యంగా రహదారి భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం, సూచిక బోర్డులు ఏర్పాటు, రోడ్ మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి భీంగల్ ఎస్సై సందీప్. ఆయా శాఖ అధికారులు తదితరులు ఉన్నారు..

## బీజేపీ జిల్లా అధ్యక్షుడుని కలిసిన కొండూరు గౌడ సంఘము సభ్యులు



**సిరికొండ ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** సిరికొండ మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు, దినేష్ పటేల్ కులాచారిని కలిశారు. గ్రామం లో నిర్మించతలపెట్టిన రేణుక మాత తల్లి ఆలయం కు పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఎంపీ ల్యాండ్స్ నిధుల నుంచి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని ఆయనకు గౌడ సంఘము ప్రతినిధులు కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు గౌడ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, నర్స గౌడ్, తొర్లికొండ శంకర్ గౌడ్, కాషా గౌడ్, ఆనంద్ గౌడ్, గంగాధర్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, సాగర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారి పై దాడి.. ఒకరి అరెస్ట్

**కమ్మర్ పల్లి ఆగస్టు 12 (సాక్ష్యం న్యూస్)** అటవీ శాఖ అధికారి జీపు పై బ్లేడ్ ట్రాక్టర్ తో దాడి చేసిన అబ్దుల్ జూబెర్ ను రిమాండ్ కి పంపినట్లు యస్ ఐ అనిల్ రెడ్డీ తెలిపారు.. వివరాలు ఇలా వున్నాయి గత 10న రాత్రి అమీర్ నగర్ ఫారెస్ట్ బీట్ లో అటవీ భూమినీ అక్రమంగా చదును చేస్తున్నారని సమాచారం రావడం తో అటవీ సిబ్బంది అక్కడికి వచ్చారని తెలుసుకున్న, జుబేర్ అనే వ్యక్తి అటవీ సిబ్బంది నుండి తప్పించుకోవాలనే ఉద్దేశ్యంతో వారి ప్రభుత్వ జీపును అతని బ్లేడ్ ట్రాక్టర్ తో పలు సార్లు ఢీ కొట్టి అక్కడి నుండి జుబేర్ పారిపోగా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పవన్ కుమార్ ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి , జుబేర్ని అరెస్ట్ చేసి, ట్రాక్టర్ సీజ్ చేసి రిమాండ్ కి తరలించి నట్లు తెలిపారు.




# ఈ ఏడాది టీమిండియా పూర్తి షెడ్యూల్ విడుదల

ఆసియా కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి ఆసియా కప్ యూఏఈలో సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరగనుంది. భారత క్రికెట్ జట్టు గ్రూప్ %ూా%లో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇదే గ్రూపులో ఒమన్, యూఏఈ కూడా ఉన్నాయి. అంటే, సూపర్ 4కి భారత్, పాక్ అర్హత సాధించే బలమైన జట్లుగా ఉన్నాయి. ఒకవేళ సూపర్ 4కు చేరినా, మరోసారి భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు సెప్టెంబర్‌లోనే మహిళల ప్రపంచ కప్ కూడా ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్, మ్యాచ్‌ల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు ఆడుతున్నాయి, వీటిని నాలుగు జట్ల చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి వస్తుంది. గ్రూప్ నుంచి రెండు జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు ఇతర 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ భారత్, పాక్ సూపర్ 4కి చేరుకుంటే.. మరోసారి దాయాదులు తలపడతాయి. ఆసియా కప్‌లో ఇండియా మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఫైనల్‌కు చేరుకుంటే, కనుక మొత్తం 7 మ్యాచ్‌లు అవుతాయి. సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య ఒక మ్యాచ్ ఖచ్చితంగా ఉంది. గ్రూప్ %ూా% నుంచి భారత్, పాకిస్తాన్ సూపర్ 4కి వెళ్లే అవకాశం ఉంది, ఆ మ్యాచ్ తేదీ గ్రూప్ దశ ముగిసిన తర్వాత నిర్ణయిస్తారు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరుకుంటే, ఆసియా కప్‌లో భారత్, పాక్ మధ్య మొత్తం 3 మ్యాచ్‌లు జరుగుతాయి. 28వ తేదీన ఆసియా కప్ ముగిసిన తర్వాత, టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని తరువాత, ఆస్ట్రేలియా పర్యటనలో 3 వన్డేలు మరియు 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబడుతుంది. ఇక్కడ విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ తిరిగి వస్తున్నారు, వీరు ఇప్పుడు %ాణ×% ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. దీని తరువాత భారత్–దక్షిణాఫ్రికా టెస్ట్, వన్డే మరియు టీ20 సిరీస్ ఉంటుంది. భారత మహిళల జట్టు సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో 2 వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. భారతదేశంలో జరగనున్న ప్రపంచ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఉంది.

## చరిత్ర సృష్టించిన జూనియర్ ఏబీడీ!


సౌతాఫ్రికా యువ క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రెండో సౌతాఫ్రికా బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన రెండో టీ20లో 41 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా డెవాల్డ్ బ్రెవిస్ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో అతను న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్టిల్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్‌ను అధిగమించాడు. గప్టిల్ ఆస్ట్రేలియాపై 49 బంతుల్లోనే శతకం సాధించాడు. సౌతాఫ్రికా తరఫున అత్యంత వేగంగా శతకాలు నమోదు చేసిన బ్యాటర్ల జాబితాలో డెవాల్డ్ బ్రెవిస్ రెండో స్థానంలో నిలిచాడు. అతనికి కన్నా ముందు డేవిడ్ మిల్లర్ ఉన్నాడు. 2017లో బంగ్లాదేశ్‌పై అతను 35 బంతుల్లోనే శతకం సాధించాడు. డేవిడ్ మిల్లర్, డెవాల్డ్ బ్రెవిస్ తర్వాత క్వింటన్ డికాక్(43 బంతుల్లో), రిచర్డ్ లెవెల్(45 బంతుల్లో), ఫాఫ్ డుప్లెసిస్(46 బంతుల్లో) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. టీ20 ఫార్మాట్‌లో సెంచరీ బాదిన సౌతాఫ్రికా యంగెస్ట్ బ్యాటర్‌గా నిలిచాడు. అతను 22 ఏళ్ల 105 రోజుల వయసులో ఈ రికార్డ్ సాధించాడు. బ్రెవిస్ కన్నా ముందు రిచర్డ్ లెవి 24 ఏళ్ల 36 రోజుల వయసులో సెంచరీ సాధించాడు. 2012లో న్యూజిలాండ్‌పై అతను శతకం సాధించాడు. జూనియర్ ఏబీడీగా అభిమానుల ప్రేమను పొందిన డెవాల్డ్ బ్రెవిస్.. 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆసీస్ బౌలర్లను ఊచకోత కోసాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) మాత్రమే రాణించాడు. ఆస్ట్రేలియా బౌలరర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు.



# ఆసీస్‌పై సౌతాఫ్రికా ఘన విజయం!



ఆస్ట్రేలియా పర్యటనలో ఎట్టకేలకు సౌతాఫ్రికా తొలి విజయాన్నందుకుంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన సఫారీ టీమ్.. ఆ పరాజయం నుంచి త్వరగానే తేరుకుంది. మంగళవారం ఆతిథ్య ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో 53 పరుగుల తేడాతో గెలుపొందింది. జూనియర్ ఏబీడీ, డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర శతకంతో సౌతాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్ 1–1తో సమంగా నిలిచింది. సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20 శనివారం జరగనుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ (56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగాడు. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) రాణించాడు. ఆస్ట్రేలియా బౌలరర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ఆస్ట్రేలియా 17.4 ఓవర్లలో 165 పరుగులకే కుప్పకూలి ఓటమిపాలైంది. మరోసారి టీమ్ డెవిడ్(24 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సలతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ మిచెల్ మార్ష్(13 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22), అలెక్స్ క్యారీ(18 బంతుల్లో 3 ఫోర్లతో 26) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో క్వెనా మఫకా(3/57), కోర్బిన్ బోచ్(3/20) మూడేసి వికెట్లు తీయగా.. మార్క్‌రమ్, పీటర్ రబడా తలో వికెట్ తీసారు.




# త్వరలో సల్మాన్ కొత్త ఐపీఎల్ టీమ్

క్రికెట్, బాలీవుడ్ మధ్య చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉంది. ఐపీఎల్ దీనిని మరింత బలోపేతం చేసింది. బాలీవుడ్ స్టార్స్ అయిన షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా చాలా కాలం నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలైన కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌కు యజమానులుగా ఉన్నారు. ఒకానొక సమయంలో శిల్పా శెట్టి కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. అయితే, ఇటీవల సల్మాన్ ఖాన్‌ను కూడా ఐపీఎల్‌లో టీమ్ ఎందుకు కొనకూడదు అని అడిగితే, ఆయన ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపరిచింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను మీరు ఎప్పుడైనా ఐపీఎల్‌లో టీమ్ కొనాలనుకుంటున్నారా? అని అడిగారు. దీనికి సల్మాన్ స్పందిస్తూ.. ఐపీఎల్‌కు ఇప్పుడు మేము చాలా ముసలివాళ్లం అయ్యామని నవ్వుతూ సమాధానం చెప్పారు. కాగా, ఈ సంవత్సరం సల్మాన్ ఖాన్ ఐఎస్‌పీఎల్ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) లో ఢిల్లీ ఫ్రాంచైజీకి యజమానిగా మారారు. ఐపీఎల్ మొదటి సీజన్ అయిన 2008లోనే తాను ఒక జట్టుకు యజమానిగా మారే అవకాశం వచ్చిందని సల్మాన్ ఖాన్ వెల్లడించారు. కానీ, ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే నాకు ఐపీఎల్ ఆఫర్ వచ్చింది. కానీ నేను తీసుకోలేదు. దీని గురించి నేను ఇప్పుడు బాధపడటం లేదు, సంతోషంగా ఉన్నానని సల్మాన్ ఖాన్ అన్నారు. షారుఖ్ ఖాన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీలో 55 శాతం వాటాలు కలిగి ఉన్నారు. మిగిలిన 45 శాతం వాటాలు జూహీ చావ్లా భర్త జై మెహతాకు చెందిన మెహతా గ్రూప్ వద్ద ఉన్నాయి. ప్రీతి జింటా 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. ఆమెకు ఆ జట్టులో 23 శాతం వాటాలు ఉన్నాయి. శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా 2009లో రాజస్థాన్ రాయల్స్‌లో 11.9 శాతం వాటాలు కొనుగోలు చేశారు. ఈ వాటాలు 2015 వరకు వారి దగ్గరే ఉన్నాయి. అక్షయ్ కుమార్ ఏ జట్టుకు యజమాని కానప్పటికీ, చాలా ఏళ్ల క్రితం ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టాలను తగ్గించుకోవడానికి ఢిల్లీ ఈ ఒప్పందం చేసుకుంది.

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా విజయంతో ముగించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో అసాధారణ ప్రదర్శన కనబర్చిన టీమిండియా 2-2తో సిరీస్‌ను సమం చేసుకుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్ రిటైర్మెంట్ అనంతరం బరిలోకి దిగిన తొలి సిరీస్‌లోనే టీమిండియా అద్వితీయమైన ప్రదర్శన చేసింది. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన శకాన్ని ఘనంగా ప్రారంభించాడు. ఈ సిరీస్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో రాణించింది. కానీ నెంబర్ 3 స్థానం నుంచి మాత్రం ఆశించిన పరుగులు రాలేదు. ఈ స్థానంలో ఆడించిన కరుణ్ నాయర్, సాయి సుదర్శన్‌లు ఒక్కో హాఫ్ సెంచరీ మాత్రమే నమోదు చేశారు. దాంతో శ్రేయస్ అయ్యర్‌ను ఈ స్థానంలో ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం అభిమన్యు ఈశ్వరన్‌ను ఈ స్థానంలో ఆడించాలని సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో అతనికి ఒక్క మ్యాచ్‌లో అవకాశం దక్కలేదు. అంతకుముందు ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. దాంతో అతను ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయలేదు. ఈ క్రమంలోనే మూడో స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గంగూలీ సూచించాడు.




## కెప్టెన్ అంటే శుభ్‌మన్ లా ఉండాలి

### గిల్‌పై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం గొప్ప విషయమని కొనియాడాడు. ఇది భారత క్రికెట్‌కు శుభపరిణామమని చెప్పిన లిటిల్ మాస్టర్.. యువ క్రికెటర్లకు మంచి సంకేతాలను ఇస్తుందని పేర్కొన్నాడు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని శుభ్‌మన్ గిల్ చాటి చెప్పాడని మెచ్చుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు లేనప్పుడు భారత ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాటాన్ని బీసీసీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా 3–1 తేడాతో ఓడిన తర్వాత బీసీసీఐ ఈ నిబంధనను తీసుకొచ్చింది. దాంతోనే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దాదాపు దశాబ్దం తర్వాత రంజీట్రోఫీ ఆడారు. శుభ్‌మన్ గిల్ కూడా దులీప్ ట్రోఫీలో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. అతను నార్త్ జోన్ జట్టును




నడిపించనున్నాడు. తాజాగా ఈ విషయంపై స్పందించిన గవాస్కర్.. గిల్ నిర్ణయాన్ని ప్రశంసించాడు. 'దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం మంచి నిర్ణయం. బంగ్లాదేశ్ పర్యటన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. అలాగే శ్రీలంకతో కూడా ఎలాంటి సిరీస్ లేదు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ.. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చింది. దాంతో టీమిండియా టాప్ ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీ ఆడనున్నారు. శుభ్‌మన్ గిల్ నార్త్ జోన్‌కు సారథ్యం వహించనున్నాడు. ఈ టోర్నీకి అందుబాటులో ఉండి, ఇతర ఆటగాళ్లకు శుభ్‌మన్ గిల్ ఆదర్శంగా నిలుస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో పాల్గొన్న టీమిండియా ఫాస్ట్ బౌలర్లు దులీప్ ట్రోఫీకి దూరంగా ఉండటం మంచి నిర్ణయమే.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అటు కెప్టెన్‌గా.. ఇటు బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ సత్తా చాటాడు. 754 పరుగులతో రాణించాడు. ఒక సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 1971లో సునీల్ గవాస్కర్ ఓ సిరీస్‌లో 774 పరుగులు చేసి టాప్‌లో కొనసాగుతున్నాడు.

## ఆసియాకప్ కు సిద్ధమవుతున్న బుమ్రా !

ఆసియాకప్ 2025 టోర్నీకి ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌లే ఆడిన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ 2025 టోర్నీ ఆడనున్నాడు. పనిభారం కారణంగా ఈ టోర్నీకి బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆసియాకప్ ఆడేందుకు బుమ్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రా.. ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్ రిపోర్ట్స్ అందిన తర్వాత అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఆగస్ట్ 19, 20వ తేదీల్లో సమావేశం కానుంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. హెర్నియా సర్జరీ నుంచి కోలుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. ఇంగ్లండ్ పర్యటనలో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌తో టీ20 ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో జరిగిన టీమిండియా ఆఖరి టీ20 సిరీస్‌కు గిల్ దూరంగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన బ్యాటింగ్ లైనప్‌నే ఆసియాకప్‌లో కొనసాగించే అవకాశం ఉంది. కీపర్‌గా బ్యాటర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటాడు. అతనికి బ్యాకప్‌గా జితేశ్ శర్మ లేదా ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించనుంది. ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండటంతో జట్టు ఎంపిక సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య పోటీ నెలకొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణవైపు సెలెక్టర్లు మొగ్గు చూపవచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్ల కోటాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు. వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వడం కూడా కష్టమే. జస్‌ప్రీత్ బుమ్రా రాకతో టీమిండియా బౌలింగ్ బలం పెరగనుంది. బుమ్రా వేసే నాలుగు ఓవర్లు జట్టుకు కీలకం కానున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరిసారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా(2/18) తన ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఐపీఎల్‌లోనూ బుమ్రా మెరుగైన ప్రదర్శనే చేశాడు.




## నెంబర్ 3లో అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడించాలి

### టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు లోటుగా కనిపించిన స్థానం ఇది మాత్రమేనని చెప్పాడు. 'అభిమన్యు ఈశ్వరన్‌కు ఇంకా చాలా వయసు ఉంది. అతనికి అవకాశం వస్తుందని నేను నమ్ముతున్నాను. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా పరుగులు రాబట్టారు. కానీ నెంబర్ 3 బ్యాటర్ మాత్రం రాణించలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఇదే లోటుగా కనిపించింది. బహుశా ఈ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌ను ప్రయత్నించవచ్చు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. తన కొడుకు అరంగేట్రంపై గంభీర్ హామీ ఇచ్చాడని అభిమన్యు ఈశ్వరన్ తండ్రి రంగనాథన్ ఈశ్వరన్ తెలిపాడు. 'నా కుమారుడితో గంభీర్ మాట్లాడాడు. సరైన దారిలో ఉన్నావని, తప్పకుండా ఆడే అవకాశం వస్తుందని భరోసా ఇచ్చాడు. కేవలం ఒకటి, రెండు మ్యాచ్‌లకే బయటకు పంపించే వ్యక్తిని కాదని గంభీర్ మా అబ్బాయికి చెప్పాడు. గంభీర్ చెప్పిన విషయాలను అభిమన్యు నాతో చెప్పాడు. భవిష్యత్తులో టీమిండియాకు మరింత కాలం ఆడేలా కోచింగ్ విభాగం అండగా నిలుస్తుందని ఆ మాటలను బట్టి అర్థమైంది. గత నాలుగేళ్లుగా నా కుమారుడు అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు.'అని రంగనాథన్ తెలిపారు.

# GMB ఎంటర్‌టైన్‌మెంట్ ప్రజెంట్స్, సత్య దేవ్, వెంకటేష్ మహా, A+S మూవీస్ & శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 'రావు బహదూర్' మెజెస్టిక్ ఫస్ట్ లుక్ రిలీజ్, ఇండిపెండెన్స్ డే కి "నాట్ ఈవెన్ ఎ టీజర్" రిలీజ్

సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ GMB ఎంటర్‌టైన్‌మెంట్, C/o కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య చిత్రాలతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్ వెంకటేష్ మహా తాజా చిత్రం 'రావు బహదూర్'ను గర్వంగా ప్రజెంట్ చేస్తున్నారు. వర్సటైల్ యాక్టర్ సత్య దేవ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని A+S మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నాయి. ఇవి తెలుగు సినిమాలోని అత్యంత విజయ వంతమైన నిర్మాణ సంస్థలు. A+S మూవీస్ ఇంతకుమందు పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ మేజర్‌లో GMB ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి పనిచేశాయి, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ విమర్శకుల ప్రశంసలు పొందిన 'క' కి మద్దతు ఇచ్చాయి. రావు బహదూర్ కథ నచ్చి మహేష్ బాబు, నమ్రత ప్రొడక్షన్‌లోకి వచ్చారు. మంచి కంటెంట్ ఉన్న కథలకు వీరి మద్దతు ఎప్పుడూ వుంటుంది. సక్సెస్ ఫుల్ బ్యానర్స్ కలిసి రావడంతో ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో, అద్భుతమైన ప్రొడక్షన్ విలువలతో, వరల్డ్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు. రావు బహదూర్ ఓ సైకలాజికల్ డ్రామా. ఓ రాజవంశం నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహా. గొప్ప విజువల్స్, భావోద్వేగాలు, చరిత్రా-సంస్కృతి కలిపిన



ప్రపంచాన్ని చూపించబోతున్నారు. తెలుగు కథ గ్లోబల్ ఆడియెన్స్ కోసం రెడీ అవుతోంది.

ఈరోజు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్‌ను అరిస్టోక్రాటిక్ డ్రెస్‌లో, చుట్టూ నెమలి పించాలు, తీగలు, చిన్న చిన్న బొమ్మల మధ్య కనిపించడం చాలా క్యురియాసిటీని పెంచింది. ఆగస్టు 15న థియేటర్స్‌లో "నాట్ ఈవెన్ ఎ టీజర్" అనే స్పెషల్ వీడియో రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత ఆగస్టు 18న డిజిటల్‌లో వస్తుంది. దర్శకుడు వెంకటేష్ మహా మాట్లాడుతూ.. ఇది ప్రపంచానికి వినిపించాల్సిన తెలుగు కథ. సత్యదేవ్ మాట్లాడుతూ.. ఒక యాక్టర్‌గా, రావు బహదూర్ లాంటి సినిమా దొరకడం అరుదు. ప్రతి ఉదయం ఐదు గంటల మేకప్... నేను కేవలం నటించలేదు, నిజంగానే రావు బహదూర్‌గా బతికాను. ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం ఈ సినిమా పని చేస్తున్నారు. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ, స్మరణ్ సాయి సంగీతం, రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు. పవర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్, విజనరీ డైరెక్టర్, అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తున్న హీరో ఇవన్నీ కలిపి రావు బహదూర్ మోస్ట్ అవైటెడ్ ఇండియన్ సినిమాలలో ఒకటిగా నిలిస్తోంది. ఈ చిత్రాన్ని 2026 వేసవిలో తెలుగు, మల్టిపుల్ లాంగ్వేజెస్ సబ్‌టైటిల్స్‌తో గ్లోబల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.



# ZEE5లో 'మోతేవారి లవ్ స్టోరీ' అద్వితీయ విజయం

## 3 రోజుల్లో 2,00,000లకు పైగా వీక్షకులను ఆకర్షించిన బ్లాక్ బస్టర్ సిరీస్

గ్రామీణ కథలు, మూలాల్లోంచి ఎమోషన్స్ తీసుకుని ZEE5 సరి కొత్త సిరీస్‌లను అందిస్తోంది. తాజాగా ZEE5 గ్రామీణ తెలంగాణ ప్రాంతంలోని మూలాల్ని ప్రతిబింబించేలా 'మోతేవారి లవ్ స్టోరీ'ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చింది. ఇందులో అనిల్ గీలా, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటించారు. ఆగస్టు 8న ప్రీమియర్ అయిన ఈ సిరీస్ సంచలనాత్మక స్పందనను దక్కించుకుంది. విడుదలైన మూడు రోజుల్లోనే 2,00,000 మందికి పైగా వీక్షకులను ఆకర్షించింది.

శివ కృష్ణ బుర్రా రచన, దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో మురళీధర్, సదన్న, విజయ లక్ష్మి, సుజాత ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, మై విలేజ్ షో బ్యానర్‌లపై మధుర శ్రీధర్, శ్రీరామ్ శ్రీకాంత్ 'మోతేవారి లవ్ స్టోరీ'ని నిర్మించారు.

తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో రూపొందిన 'మోతేవారి లవ్ స్టోరీ' ఆరెపల్లి గ్రామం చుట్టూ తిరుగుతుంది. ఆ ఊర్లోని పర్షి (అనిల్ గీలా) అనే యువకుడి చుట్టూ కథ నడుస్తుంది. అతను సత్తయ్య (మురళీధర్ గౌడ్) కుమార్తె అనిత (వర్షిణి)తో ప్రేమలో పడతాడు. కానీ సత్తయ్య, అతని సోదరుడు నర్సింగ్ (సదన్న) తమ దివంగత తండ్రి రాసిన ఓ వీలునామాను బయటపడటం, దీంతో ఓ భూ వివాదం చెలరేగడం.. ఇక దీంతో హాస్యం, భావోద్వేగాలు పుట్టుకు రావడం, చివరకు ఊహించని మలుపులకు దారి తీయడం జరుగుతుంది.

విడుదలైనప్పటి నుండి ఈ సిరీస్ గ్రామీణ ప్రాంతాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ZEE5 లోని ట్రెండింగ్ చార్టులలో ఈ సిరీస్ అగ్రస్థానంలో నిలిచింది. కొద్ది కాలంలోనే 'మోతేవారి లవ్ స్టోరీ' తెలుగు రాష్ట్రాలలోని అన్ని వర్గాల ప్రేక్షకులకు ఆకట్టుకునేలా ఉంది.

శ్రీకాంత్ అరుపుల తన సినిమాటోగ్రఫీతో విజువల్స్‌కు ప్రాణం పోశారు. సుందరమైన గ్రామీణ ప్రకృతి దృశ్యాలను అందంగా చూపించారు. చరణ్ అర్జున్ తన అద్భుతమైన పాటలు, ఉత్తేజకరమైన నేపథ్య సంగీతంతో సిరీస్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకు వెళ్లారు. ఎడిటింగ్ అనిల్ గీలా నిర్వహించగా.. శ్రీరామ్ ప్రశాంత్, అనిల్ గీలా ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా పనిచేశారు.



# 'అన్నపూర్ణ తల్లి బువమ్మ' లాంటి ఆదర్శమైన చిత్రాలు మరెన్నో రావాలి" అని చిత్ర గుమ్మడికాయి ఈవెంట్ లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

సముద్ర, శివిక, కుసుమ, సుప్రియ, నవీన్ మట్టా, రోహిల్, ఆదిల్, రూపేష్, కీలక పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం 'అన్నపూర్ణ తల్లి బువమ్మ'. గోరి బ్రదర్స్ మీడియా, బ్లాక్ అండ్ వైట్ మూవీ మార్క్ పతాకాలపై సిరాజ్ ఖాదరన్ గోరి నిర్మిస్తున్నరు. సురేష్ లంకలపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి, రాధికాపతి దాస్ ప్రభు, సాయి విజయేందర్ సింగ్ తదితరులు హాజరయ్యారు. బాలినేని శ్రీనివాసరెడ్డి టీమ్ అందరికీ షీల్డ్‌లు అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ''అన్నపూర్ణమ్మ అయిన డొక్కా సీతమ్మ గారి గురించి ఇంతకు ముందు ఎవరికీ పెద్దగా తెలీదు. పవన్ కల్యాన్ వల్ల ఆమె పేరు ఇప్పుడు అందరికీ తెలిసింది. ఏ సమయంలో అయిన ఆమె వండి వార్చి వడ్డించేదని చెబుతుంటారు. అలాంటి వ్యకి కథతో సినిమా చేయడం ఆనందంగా ఉంది. ఆంధ్రాలో మధ్యాహ్నం పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం. పవన్‌కల్యాణ్‌గారి స్ఫూర్తితో నేను కూడా ఒంగోలులో డొక్కా సీతమగారి పేరున అన్నదానం మొదలుపెడతారు. ఈ సినిమా విషయానికొస్తే.. ఇలాంటి మంచి వ్యక్తి కథలు జనాలకు తెలియాలి. పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో చక్కని సందేశంతో తీసిన ఈ సినిమా విజయవంతం కావాలి. ఇలాంటి ఆదర్శవంతమైన చిత్రాలు నేటి సమాజానికి అవసరం'' అని అన్నారు.

డొక్కా సీతమ్మ పాత్రధారి శివిక మాట్లాడుతూ 'నా తొలి చిత్రమది. నటిగా లాంచ్ అవ్వడానికి ఇంతకన్నా మంచి టీమ్ దొరకదు. అద్భుతమైన పాత్ర ఇచ్చారు. న్యాయం చేశాననే అనుకుంటున్నా'' అన్నారు. వి. సముద్ర మాట్లాడుతూ ''డొక్కా సీతమ్మగారి జీవిత కథ ఈ సినిమా. ఇలాంటి సినిమాలు తీయడం కొందరు నిర్మాతలకే దక్కుతుంది. ఈ నిర్మాతలకు జీవిత కాలం చెప్పుకునే సినిమా అవుతుంది. ఇందులో సీతమ్మగారి భర్తగా నటించడం అదృష్టం. నేను ఎంతోమంది స్టార్‌లను డైరెక్ట్ చేశాను. కానీ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. దర్శకుడు సురేశ్ బాగా తీశాడు'' అని అన్నారు.దర్శకుడు సురేశ్ లంకలపల్లి మాట్లాడుతూ ''మంచి టీమ్ కుదిరింది. నా టీమ్ బాగా చేసిందని చేను చెప్పను. తెరపై వాళ్ల పెర్‌ఫార్మెన్స్ చూసి ప్రేక్షకులే చెబుతారు. మంచి సినిమా తీశానని, ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మకంగా చెప్పగలను" అని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ ''సినిమా పూర్తయింది. గుమ్మడికాయ కొట్టేశాం. త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసి సినిమాను విడుదల చేస్తాం'' అని అన్నారు.


## విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, -ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి.

# 14న విడుదలవుతున్న కూలీ, వార్-2

కూలీ, వార్ 2 సినిమాలకు తెలంగాణలో టికెట్లు రేట్లు పెంచబోతున్నట్లు సోమవారం సాయంత్రం నుంచి వార్తలు వైరలయ్యాయి. అయితే ఈ నిర్ణయంపై అటు- అభిమానులతో పాటు- మువీ లవర్స్ కూడా తీవ్రంగా తప్పుబట్టారు. డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచి ఈ దోచుకోవడం ఏంటి అని సోషల్ మీడియాలో నిర్మాతలతో పాటు- తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దీంతో టికెట్ ధరలపై నిర్మాతలు వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. సాధారణ టికెట్ ధరలకే ఈ సినిమా టికెట్‌లను అందుబాటులో ఉంచబోతున్నట్లు- సినీ వర్గాల సమాచారం. దీనికి సంబంధించి అప్‌డేట్ రానుంది. మరోవైపు ఈ రెండు సినిమాల బుకింగ్స్ ఓపెన్ కాబోతున్నాయి. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న కూలీ సినిమాతో పాటు- హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో రాబోతున్న వార్ 2 చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అయితే ఈ రెండు డబ్బింగ్ సినిమాలకు తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ రేట్లు- పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చినట్లు- వార్తలు వస్తున్నాయి. కూలీ సినిమాకు తమిళనాడులో అత్యధిక టికెట్ ధర రూ.190 రూపాయలు ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో వచ్చేసరికి ఆ ధర దాదాపు రూ.450 నుంచి రూ.500 వరకు వెళుతుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హిందీ నుంచి వస్తున్న డబ్బింగ్ చిత్రం వార్ 2 కి కూడా హిందీలో రూ.250 టికెట్ రేట్లు- ఉండగా.. తెలంగాణలో రూ.400 వరకు ఉండబోతుందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇవే రేట్లు- కొనసాగితే.. భవిష్యత్తులో ప్రేక్షకులు థియేటర్లకి రావడం మానేసి.. ఓటీటీ- లేదా.. పైరసీ వెబ్‌సైట్‌లకు అలవాటుపడతారని విశ్లేశకులు భావిస్తున్నారు.



## విజయ్ ఆంటోనీ, అరుణ్ ప్రభు, రామాంజనేయులు జవ్వాజీ, సర్వంత్ రామ్ క్రియేషన్స్, విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్

తెలుగు ప్రేక్షకులను అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో 'భద్రకాళి' వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. ఇప్పటికే విడుదలైన టీజర్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు

## మధు శాలిని ప్రెజెంట్స్ రాడికల్ పిక్చర్స్ 'కన్యా కుమారి' ఆగస్టు 27న థియేటర్లలో రిలీజ్

ప్రముఖ నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ లో శ్రీచరణ్ గీత్ సైనీని ప్రేమగా ఎత్తుకుంటూ, ఆమె చేతులకు సీతాకోకచిలుక రెక్కలు అలంకరించినట్టుగా డిజైన్ చేయడం ఆకట్టుకుంది."అన్ ఆర్గానిక్ ప్రేమ కథ" అన్న ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెంచింది. రిలీజ్ దగ్గరపడటంతో టీమ్ మరింత జోరుగా ప్రమోషన్స్‌కి సిద్ధమవుతోంది.శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ లో సహజ వాతావరణంలో నడిచే ఈ లైఫ్ ఫీల్ కథ సినిమాటిక్ టచ్‌తో ఒక కొత్త ఫీల్ ని అందించనుంది. రవి నిలమర్తి అందించిన ఆకట్టుకునే సంగీతం, శివ గాజుల, హరి చరణ్ కె అద్భుతమైన సినిమాటోగ్రఫీ, నరేష్ అడుపా ఎడిటింగ్ ఇవన్నీ ఈ ప్రేమకథను మరింత అందంగా మలిచాయి. పల్లె అందాలు, ఆకట్టుకునే ప్రేమకథ, పండుగ వాతావరణంతో కన్యా కుమారి ఈ సీజన్‌లో మనసులను కట్టిపడేయడానికి సిద్ధంగా ఉంది.



# వార్-2 లో బాబీ డియోల్ రోల్?

**ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్2' కియారా అడ్వాణీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు.**

ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ సినిమాలో కనిపించనున్నట్లు- సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా -ల్గ÷కె-మాక్స్‌లో బాబీ అతిథి పాత్రలో మెరుస్తారని సమాచారం. ఇటీ-వల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని వాటిని ఎవరూ రివీల్ చేయొద్దని కోరారు. దీంతో ఆ సర్‌ప్రైజ్ ఈ పాత్రే కావొచ్చని అభిమానులు భావిస్తున్నారు. యానిమల్'తో మంచి విజయాన్ని అందుకుని అందరి ప్రశంసలు సొంతం చేసుకున్నారు బాబీ దేవోల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విజయంలో స్క్రిప్ట్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. సూర్య హీరోగా వచ్చిన 'కంగువా'లో ఆయన ప్రతి నాయకుడిగా కనిపించారు. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోకపోవడంపై ఆయన స్పందించారు. స్క్రిప్ట్ సరిగా లేకపోతే ఏ సినిమా కూడా ఆడదని అన్నారు. సూర్య చాలా గొప్ప నటు-డు. 'కంగువా' మంచి విజయం సాధిస్తుందని అందరం అనుకున్నాం. కానీ మేం ఆశించింది జరగలేదు. నేను నటు-డిగా ఎదగడానికి సినిమాలు చేస్తున్నాను. అందుకే భిన్నమైన పాత్రలు ఎంచుకుంటాను. 'డాకు మహారాజ్'లో బాలకృష్ణతో నటించిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నిజంగానే మాస్ హీరో' అని తెలిపారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756